నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
గురువారం 10 అక్టోబర్ 2024
పేజీలు : 13

# ఇదిగో మా ఆవిడ అవినీతి

- భార్య లంచగొండితనాన్ని బయటపెట్టిన భర్త
- మణికొండ మున్సిపల్ డిఈఈ దివ్యజ్యోతి భ ర్త వీడియో వైరల్



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) : తన భార్య లంచగొండి అంటూ ప్రతి రోజు లంచం తీసుకోకుండా ఇం టికి రాదంటూ మనికొండ మున్సిపల్ డిఈఈ. దివ్యజ్యోతి భర్త శ్రీ పాద్ తన భార్య అవినీతి ఆరోపణలను వీడియో ద్వారా బయటకు వదలడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... మనికొండ మున్సిపల్ లోని డిఈఈగా పని చేసిన దివ్యజ్యోతి రెండు రోజుల క్రితం జిహెచ్ఎంసికి బదిలి అయ్యారని అన్నారు. మణికొండ మున్సిపల్ పుప్పాలగూడ బిఆర్‌సి అపార్ట్‌మెంట్‌లో ఉం టున్న వీరిద్దరి మధ్య కొన్ని రోజులుగా గొడవలు జరుగుతు న్నాయి. రోజు దివ్యజ్యోతి 500 రూపాయల మిగతా 2లో

## రూ.8 కోట్ల విలువైన...
# పంచాయతీ ఆస్థి మాయం

- అధికారం అడ్డం పెట్టుకొని అడ్డంగా కొట్టేసిన వైనం
- లే ఔట్‌లో పార్క్ పేరుతో ముందు పదిశాతం భూమిని పక్కనబెట్టి...
- ఆ తరువాత అప్పనంగా కొట్టేసిన 'స్థానిక' బడా బాబులు.!
- తమవంతు సహకారం అందిం చిన త్రివిక్రమ్ కన్‌స్ట్రక్ష న్స్ అండ్ డెవలపర్స్
- రాజకీయ నాయకుల అండతో గుట్టు చప్పుడు కాకుండా మింగేశారు
- అంతా తెలిసినా చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- ఉన్నతాధికారులైనా స్పందిం చాలని స్థానికుల డిమాండ్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 09) : రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌కు కూతపెట్టు దూరం అది.. బెంగళూర్ హైవేలో జామ్ జామ్ అంటూ దూసుకుపోయే ప్రయాణికులకు కనువింపుగా కని పించే అందమైన విలువైన స్థలం అది. దీనిపై అయ్యగారి ఆలోచన మొదలైంది.. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ స్థలాన్ని తనకు ఎలా చేరుతుందో స్కెచ్ వేశాడు. కొంత కాలం గడచిన తరువాత రియల్టర్లతో కుమ్మక్కై పక్కాగా ప్లాన్ అమలు చేశాడు. ఇంకేముంది ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడే స్థలాన్ని తనకున్న రాజకీయ పలుకుబడితో అధికార దుర్వినియోగానికి పాల్పడి సొంతం చేసుకు న్నాడు. అలా తాను స్వాధీనం చేసుకున్న స్థలం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ. 8 కోట్ల పైమాటే ఉంటుంది. ఇదేమి విచిత్రమో ఈ విషయం బయటకు తెలిసినా ఎవరూ మాట్లాడడానికి కూడా ముం దుకు రావడం లేదు. దీంతో ఆడిందే ఆట పాడిందే పాటగా గత ప్రభుత్వ పెద్దల సహాయంతో కోట్లాది రూపాయల విలు వ చేసే స్థలా న్ని తన పేరుపై మార్చుకున్నాడు. అప్పట్లో పంచాయితీకి రావలసిన భూమిని ప్రశ్నించి తీసుకోవాల్సిన వారే ఎంచక్కా ఆరగించేశాడు.

***అసలు కథ ఇదీ...***

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల పరిధి లోని తిమ్మాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబరు 73/అ1/అ నందు 2007 సంవత్సరంలో త్రివిక్రమ్ కన్‌స్ట్రక్ష న్స్ అండ్ డెవల పర్స్ వారు దస్తావేజు నెం. 6535/2007 ద్వారా రెండె కరాల భూమిని కొనుగోలు చేశారు. ఆ తరువాత అదే దస్తావేజును 2015 సంవత్సరంలో 8377/2015 ద్వారా రెక్టిఫికేషన్ డీడ్ చేసు కుని ఆ స్థలంలో ప్లాటింగ్ చేశారు. అనుమతుల కోసం తిమ్మాపూర్ గ్రామ పంచాయితీకి అందుకు సంబందించిన ప్లాన్‌ను అందజేశా రు. అయితే వారు అందించిన లైఔట్ ప్లాన్ ప్రకారం సదరు వెంచర్ నిర్వాహకులు మొత్తం విస్తీర్ణంలో 23 ప్లాట్లు (6937 గజాల్లో) చేశా రు. మిగతా 1858 గజాల స్థలాన్ని రోడ్ల కోసం కేటాయించి, ఖాళీగా ఉన్న స్థలాన్ని 788 గజాలుగా నిర్ధారించి ఇతరుల భూమి అని ప్లాన్ లో చూపారు. ప్లాన్‌లో ఒక పక్కన ఖాళీ స్థలం చూపడంతో పది



జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న కోట్ల రూపాయల విలువ చేసే స్థలం ఇదే

శాతం భూమి రిజిస్టర్ చేస్తారని అనుకున్నారో లేక ఎవరైనా అడిగి నప్పుడు చూద్దామనుకున్నారో తెలియదు గాని... అప్పటి గ్రామ పం చాయితీ ప్లాన్ ప్రకారం లేఔట్ చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు వెంచర్ నిర్వాహకులు 23 ప్లాట్లను కస్టమర్లకు అమ్మకాలు కొనసాగించారు. ఇదిలా ఉండగా హైవేకు ఆనుకొని ఉన్న వెంచర్ నిర్వాహకుల ఖాళీ స్థలం 788 గజాల స్థలాన్ని ప్రజాప్రయోజనాలకు ఇవ్వకుండానే కాలం గడిపేశారు.

***ఇక్కడే అసలు కథ ప్రారంభం***

కోట్ల రూపాయల విలువ చేసే స్థలంపై కొందరి కన్ను పడింది. ఎలాగూ ప్లాట్ల అమ్మకాలు జరిగిపోయాయని, మిగతా 2లో

## మహేశ్వరం నియోజకవర్గానికి మెట్రో సేవలు విస్తరించాలి

హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి ఎన్.వి.ఎస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన చేవెళ్ల ఎంపీ




రంగారెడ్డి జిల్లా, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09) : హైదరాబాద్‌కు మణిహారంగా నిలుస్తూ... మహానగర ప్రజలకు సేవలందిస్తున్న హైదరా బాద్ మెట్రో రైల్ ఫేస్-2లో కారిడార్-4లో మార్పులు చేసి మహేశ్వరం నియోజకవర్గానికి మెట్రో సేవలు విస్తరించాలని కోరుతూ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బీజేపీ పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం నియోజక వర్గం బీజేపీ ఇంచార్జ్, ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్‌తో కలిసి మెట్రో ఎండి ఎన్.వి.ఎస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరా ములు మాట్లాడుతూ కారిడార్ ఫోర్‌లో స్వల్ప మార్పులు చేసినట్లయితే ఎల్బీనగర్ నుండి ఎయిర్‌పోర్ట్‌కు మధ్యన దూరం చాలా వరకు తగ్గుతుందని, ఈ మార్గంలో మిగతా 2లో

## ఫార్మాసిటీకి వ్యతిరేకంగా...
# బీఆర్‌ఎస్ నేతల నిరసన



- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే అరెస్టు
- ఫార్మాసిటీ బాధితులకు అండగా ఉంటాం
- ధర్నాలో నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 9) : దుద్యాల మండలంలో ఏర్పాటు చేయనున్న ఫార్మాసిటీకి వ్యతి రేకంగా బీఆర్‌ఎస్ నాయకులు నిరసన తెలిపారు. బుధ వారం పోలెపల్లి నుంచి పాదయాత్ర చేపట్టనున్నట్లు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పిలుపునివ్వడంతో కొడంగల్ నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అక్కడికి భారీగా చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పాదయాత్రలో పాల్గొనేందుకు వస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని బొంరాస్‌పేట్ మండలం లోని తుంకిమెట్లలో పరిగి డీఎస్పీ మిగతా 2లో

## దమ్మాయాగూడా మున్సిపల్‌లో...
# అక్రమ నిర్మాణాల జోరు

- అనుమతులు ఒకోలా... నిర్మాణాలు మరోలా
- మెతక వైఖరి అవలంభిస్తున్న టౌన్ ప్లానింగ్




నాగారం నుంచి దమ్మాయి గూడకు వెళ్లే ప్రధాన రహదారిలో సెట్ బ్యాక్ లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08) : నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు అన్న చందంగా తయారైంది మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని ధమ్మాయి గూడ మున్సిపల్ పరిస్థితి. ఈ మున్సిపల్ పరిధిలో అక్రమ ఫంక్షన్ హాల్ ల నిర్మాణాలు, అదనపు అంతస్థుల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఆ భవనాలలో పార్కింగ్ సదుపాయం, సెట్ బ్యాకు లేకపోయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. విచ్చలవిడిగా సాగుతున్న నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా.. పట్టించుకోకపోవడంతో మున్సిపల్ తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో టౌన్ ప్లానింగ్ సిబ్బంది కొన్ని సార్లు అక్రమ నిర్మాణాలకు నోటీసులిచ్చి హడావిడి చేసి వెళ్లిపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. మిగతా 3లో

# ఇదిగో మా ఆవిడ అవినీతి

**మొదటిపేజీ తరువాయి...** కట్టలను తీసువచ్చి దాచి పెడుతుందని భర్త శ్రీ పాద్ అన్నారు. పెద్ద ఎత్తున కాంట్రాక్టర్ల నుండి డబ్బులు లంచంగా దండుకొని దాదాపు 70లక్షల వరకు డబ్బులు తీసుకువచ్చిందని అన్నారు. తను తీసుకురాడవమే కాకుండా తన ఇద్దరి అన్న తమ్ములకు డబ్బులను పంచుతుందని అన్నారు. డిఈఈ. దివ్యజ్యోతి, ఈఈ సాయి ఇద్దరు కలిసి ఒక పార్కుకి రెండు బిల్లులు పాస్ చేసారని, అల్కాపూరిలో ఎక్సర్‌సైజ్ పార్కులో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నారు. ఆరోపణలు ఎక్కువ కావడంతో జిహె చ్ఎమ్‌సి బదిలి చేయించుకున్నట్లు సమాచారం. దీనివల్ల ఈమె వెనుక ఉన్న అధికారులకు, రాజకీయ నాయకులకు ఉచ్చు బిగుస్తుందని అంటున్నారు. ఈ సందర్భంగా డిఈఈ. దివ్యజ్యోతి మాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా నేను మా భర్త గోడవలతో దూరంగా ఉంటున్నామని కోర్డులో విడాకుల కేసు నడుస్తుందని కావలనే నాపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమే ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత అవినీతి జరుగుతున్నా అధికారులు నిఘా వేయాలేదు అని, ఉన్నతాధికారులనై చోరువ కల్పించుకొని అవినితి అధికారులు అంతం చూడాలని స్థానికులు కోరతున్నారు.

## మహేశ్వరం నియోజకవర్గానికి మెట్రో సేవలు విస్తరించాలి

మొదటిపేజీ తరువాయి... మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్ పల్లి మున్సిపాలిటీ, మహేశ్వరం మండల్, కందుకూరు మండలంలోని ప్రజలందరికీ మెట్రో రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ జిల్లా ఇంచార్జిగా దొడ్డి శ్రీనివాస్




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 09) ః బహుజన సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జిగా ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామానికి చెందిన న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ నియమితులయ్యారు. బుధవారం బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇబ్రం శేఖర్, గుండెల ధర్మేందర్, గ్యార జగన్‌ల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో దొడ్డి శ్రీనివాస్ నియామకాన్ని ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు లింగం, పానుగంటి ప్రవీణ్, జిల్లా మహిళా కన్వీనర్ కంబాలపల్లి శాంత, నాయకులు అబ్రహం లింకన్, ఇందుమంతి, గుండె శ్రీనివాస్, చిత్రం కృష్ణ, సాయిరామకృష్ణ, జి. బాలయ్య, సొంటె శ్రీనివాస్, అబ్బి జగన్, ఎర్ర రాధాకృష్ణ, చెన్నయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల అరెస్టు



చౌదరిగూడ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) : కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మాసిటీ ఏర్పాటును నిరసిస్తూ, బీఆర్ఎస్ అద్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్తున్న ఆ పార్టీ నాయకులను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు అక్కడికి వెళ్ళకుండా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో మాజీ వైస్ చైర్మెన్ పడకంటి వెంకటేశ్ మట్టాడుతూ... రైతులకు నష్టం కలిగించే ఫార్మాసిటీని నిరసిస్తూ... రాజ్యాంగ బద్ధంగా చేపట్టిన ధర్నాకు వెళ్తుంటె ఆరెస్టు చేయడం దారునమన్నారు. అనంతరం జిల్లేడ్ చౌదరిగూడ మాజీ సర్పంచ్ బాబురావు మాట్లాడుతూ... పచ్చటి పంట పొలాలను ఫార్మాసిటీ పేరుతో ప్రభుత్యం దోచుకునేందుకు ప్రయత్నించడాన్ని నిరసిస్తూ... రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెళ్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులచేత అక్రమంగా అరెస్టు చేసి ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రానగర్ ఆక్రమ్, మంగలి శేఖర్, రాములు, నవీన్ పటేల్, ప్రకాశ్, ప్రవీణ్, రఘు, బోల సత్యం, శేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.8 కోట్ల విలువైన...

# పంచాయతీ ఆస్థి మాయం




దస్తావేజులో ఇతరుల ఫోన్ నెంబరు

**మొదటిపేజీ తరువాయి...** పదిశాతం భూమి అడిగేవారే లేరని భావించిన సదరు వ్యక్తులు వెంచర్ నిర్వాహకులచే ఖాళీగా ఉన్న స్థలానికి 24వ నెం. ప్లాటుగా చూపిస్తూ రిజిస్టర్ చేసుకోవాలనుకున్నారు. వెంటనే వెంచర్ నిర్వాహకులైన త్రివిక్రమ్ కన్‌స్ట్రక్షన్ అండ్ డెవలపర్స్ వారి నుండి దస్తావేజు నెం.3959/2022 ద్వారా సదరు స్థలాన్ని రిజిస్టర్ చేసుకున్నారు. అయితే అట్టి దస్తావేజును రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్ రిజిస్ట్రార్ సుముఖత చూపకపోవడంతో హైకోర్టులో రిట్ వేసి ఎలాంటి ఆర్డర్ పాస్ కాకముందే దానిని బూచీగా చూపుతూ తమకున్న పలుకుబడిని ఉపయోగించారు. ఇంకేముంది చేసేదేమీ లేక సబ్ రిజిస్ట్రార్ కాస్తా నెల రోజుల గడువు తర్వాత పెండింగ్ దస్తావేజు నెం.పి 138/2022 గా ఉన్న దస్తావేజుకు రెగ్యులర్ దస్తావేజు నెంబరు కేటాయించి ఆ స్థలాన్ని సదరు నాయకుని పేరిట రిజిస్టర్ చేశారు.

**దస్తావేజులో సంబంధం లేని వ్యక్తుల ఫోన్ నెంబర్**

ఈ మొత్తం వ్యవహారంలో జరిగిన తతంగం అంతా ఇంతా కాదు. రాజకీయ పలుకుబడితో ప్రజలకు ఉపయోగపడే స్థలాన్ని దక్కించుకునే క్రమంలో విక్రయ దస్తావేజులో అమ్మినవారి ఫోన్ నెంబర్‌ను పెట్టకుండా నందిగామ మండలం రంగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఫోన్ నెంబర్‌ను పెట్టారు. అసలేం జరిగిందో తెలుసుకోవడానికి ప్రయత్నించిన మేజర్‌న్యూస్ ప్రతినిధికి అసలు విషయం అప్పుడు తెలిసింది. తన నెంబరు ఆ దస్తావేజులో ఎందుకు పెట్టారో తనకు తెలియదని సదరు మాజీ సర్పంచ్ సమాధానం ఇచ్చారు. త్రివిక్రమ్ కన్‌స్ట్రక్షన్ డెవలపర్స్‌కి మధ్యవర్తిగా ఉండి రెండెకరాల స్థలం ఇప్పించిన మాట వాస్తవమేనని, ఆ స్థలంలో వేరే వ్యక్తులు లేఅవుట్ చేసినట్లు సమాచారం ఉందన్నారు. కానీ సదరు ప్లాటు విక్రయ దస్తావేజులో తన ఫోన్ నెంబర్‌ను ఎందుకు పెట్టారో అర్థం కావడం లేదన్నారు.




గ్రామపంచాయతీకి అనుమతుల కోసం ఇచ్చిన లేఅవుట్ మ్యాప్

**అనుమతుల కోసం వచ్చినప్పుడే తెలుస్తుంది**

గ్రామ పంచాయతీల పరిధిలో అప్పట్లో చేసిన వెంచర్‌లకు ఇష్టారాజ్యంగా అనుమతులు ఇచ్చారని, చాలా వరకు పదిశాతం భూములు లేకుండా ఉన్నవి ఉండొచ్చని మున్సిపల్ కమిషనర్ బాలాజీ అన్నారు. ఈ వ్యవహారంలో కూడా అదే జరిగి ఉండవచ్చని, స్థలానికి సంబంధించి అనుమతుల కోసం మున్సిపల్‌ను ఆశ్రయించినప్పుడు ఇలాంటి విషయాలు తాము గుర్తిసామమన్న... మున్సిపల్ కమీషనర్ దీని గురించి విచారిస్తామన్నారు.

# ఫార్మాసిటీకి వ్యతిరేకంగా... బీఆర్ఎస్ నేతల నిరసన

**మొదటిపేజీ తరువాయి...** కరుణాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో అరెస్టు చేసి పరిగి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు హకీంపేట్ చౌరాస్తాలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. కాలుష్యానికి కారణమయ్యే ఫార్మాసిటీకి వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం అంటే పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడమా అని ప్రశ్నించారు. ఫార్మాసిటీ కోసం భూములు కోల్పోతున్న రైతులకు అండగా ఉంటూ పోరాటం చేస్తామన్నారు. అనంతరం దుద్యాల తహసీల్దార్ వెంకటేశ్ ప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోట్ల యాదగిరి, శేరి నారాయణరెడ్డి, చాంద్‌పాష, దేశ్యానాయక్, రామక్రిష్ణ, బండ శ్రీను, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, కోట్ల మహిపాల్, మడిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

★ ఫార్మాసిటీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

దుద్యాల మండల పరిధిలో ఏర్పాటు చేయనున్న ఫార్మాసిటీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. ఫార్మాసిటీతో ఇబ్బందులు ఏర్పడతాయని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని, ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

★ బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

ఫార్మాసిటీకి వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాదయాత్రకు పిలుపు నివ్వడంతో బీఆర్ఎస్ నాయకులు వెళ్తారనే ఉద్దేశంతో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. కొడంగల్‌లో మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, పార్టీ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు అందరికి ఉంటుందని, ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం సరైంది కాదన్నారు.

# పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 09) ః పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన 76 మంది లబ్దిదారులకు 19 లక్షల 39 వేల ఐదు వందల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారు మెరుగైన చికిత్స చేసుకుని అప్పుల పాలు కాకుండా సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పాలనలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి చురుకుగా కొనసాగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.

**ప్రభుత్వ చీఫ్ విప్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే**

తెలంగాణ శాసన మండలిలో ప్రభుత్వం చీఫ్ విప్‌గా పట్నం మహేందర్ రెడ్డి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాసనమండలిలోని చీఫ్ విప్ ఛాంబర్‌లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శంకర్ పాల్గొన్నారు.

# చేపలతోనే గంగపుత్రుల జీవనోపాధి

## మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) ః మేడ్చల్ జిల్లాలోని శామీర్పేట్ పెద్ద చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమం జిల్లా మత్స్యశాఖ సంఘ సభ్యుల ఆధ్వర్యంలోఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి,మర్రి రాజ శేఖర్ రెడ్డి లసమక్షంలో చేప పిల్లల విడుదల కార్యాక్రమం లాంఛనంగా ప్రారంభించారు. ఎనభై నుంచి వంద ఎంఎం సైజు చేప పిల్లలు వంద శాతం సబ్సిడి తో పెద్ద చెరువు శామీర్ పేట్ నందు 3,60,000 చేప పిల్లలు కట్ల, రోహు, మోసు రకాలు చేప పిల్లల విడుదల చేశారు.అలాగే జిల్లా వ్యాప్తంగా 50 శాతం, సుమారు 34 లక్షల చేప పిల్లలూ చెరువులో విడుదల చేసే లక్ష్యం ఎంచుకోవడం జరుగిందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మత్స్య శాఖ అధికారిణి పూర్ణిమ సింఘ్, రాష్ట్ర ఫెడరేషన్ చైర్మెన్ మెట్టు సాయి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ సంఘాల చైర్మెన్ మన్నెరాజు, వైస్ చైర్మన్ మోహన కృష్ణ, సంఘం డైరెక్టర్ లు వేణుగోపాల్, వెంకటేషం, దేవేందర్, అనురాధ, సత్యవతి, రాము మొదలైన వారు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడా మున్సిపల్‌లో



కీసర వార్డు సర్వే నంబర్ 19,20 లో అక్రమ నిర్మాణం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(అక్టోబర్ 08): నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు అన్న చందంగా తయారైంది మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని ధమ్మాయి గూడ మున్సిపల్ పరిస్థితి. ఈ మున్సిపల్ పరిధిలో అక్రమ ఫంక్షన్ హాల్ ల నిర్మాణాలు, అదనపు అంతస్థుల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి.ఆ భవనాలలో పార్కింగ్ సదుపాయం, సెట్ బ్యాకు లేకపోయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. విచ్చలవిడిగా సాగుతున్న నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా.. పట్టించుకోకపోవడంతో మున్సిపల్ తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో టౌన్ ప్లానింగ్ సిబ్బంది కొన్ని సార్లు అక్రమ నిర్మాణాలకు నోటీసులిచ్చి హడావిడి చేసి వెళ్లిపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**మెతక వైఖరి అవలంభిస్తున్న టౌన్ ప్లానింగ్**

నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా అక్రమంగా పెద్ద భవనాలు నిర్మిస్తున్నా పట్టించుకోవడం లేదని మెతక వైఖరి అవలంభిస్తున్నారు. కానీ సామాన్యులు, మధ్యతరగతి వారు నిర్మిస్తున్న చిన్న చిన్న నిర్మాణాలపై ధమ్మాయి గూడ మున్సిపల్ అధికారులు ప్రతాపం చూపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులకు ఒక్కో అధికారికి సిబ్బంది కొరత వలన ఒక్కొక్కరికి రెండు మూడు మున్సిపాలిటీల భాద్యత లు ఇచ్చేసరికి సమయ సరిపోక, చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ మున్సిపల్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టవద్దంటూ నిషేధిత జాబితాలో ఆ స్థలాలను గుర్తించినప్పటికీ అట్టి విషయం అమలులో ఉన్నా.. అక్రమ నిర్మాణాలు మాత్రం యథావిధిగా సాగుతున్నాయి. అడ్డుకోవాల్సిన కమిషనర్, టౌన్ ప్లానింగ్ విభాగం దృష్టి సారిస్తలేరనే ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా అక్రమ నిర్మాణాలకు కొంత మంది రాజకీయ నేతలు అండగా నిలుస్తుండడంతో చర్యలు తీసుకునేందుకు విభాగం జంకుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

**మున్సిపల్ పరిధిలో మచ్చుకు కొన్ని అక్రమ నిర్మాణాలు:**

- కీసర వార్డు పరిధిలో మెయిన్ రోడ్డులో మున్సిపల్/హెచ్ఎండీఏ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సుమారు 800 గజాలలో కమర్షియల్ షెడ్డు నిర్మిస్తున్నారు.
- మున్సిపల్ పరిధిలోని చీర్యాల వార్డు రెవెన్యూ పరిధిలో వర్ధన స్కూల్ సమీపంలో భారీ ఫంక్షన్ హాల్ పూర్తి శాతం నిర్మాణం అనుమతులు రాకుండానే కన్వెన్షన్ కొరకు భారీ షెడ్,భవన నిర్మాణం కడుతున్నారు.
- 2030 మాస్టర్ ప్లాన్‌లో రేడియల్ రోడ్డు ను ఆక్రమించి అనుమతులు లేకుండా మూడు బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు నిర్మిస్తున్నారు.
- నాగారం నుంచి దమ్మాయి గూడ కు వెళ్లే దారిలో 60 మీటర్ల ప్రధాన రహదారిలో సెట్ బ్యాక్ తీసుకోకుండా, అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తులు భవన నిర్మాణాలు జరుగుతున్నాయి.


ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో రేడియల్ రోడ్డులో అక్రమ బహుళ అంతస్తుల భవన నిర్మాణం


చీర్యాల వార్డులో పూర్తి స్థాయి అనుమతులు లేకుండా.. భారీ ఫంక్షన్ హాల్ నిర్మాణం

## ప్రతి నిర్మాణానికి నోటీసులు ఇస్తున్నాం...

**త్వరలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం : కమిషనర్ నాగమణి**



ఇటీవల మున్సిపల్‌లో విలీనమైన నిర్మాణ దశలో ఉన్న ప్రతి నిర్మాణానికి నోటీసులు జారీ చేస్తున్నాం,నిర్మాణ దారుల వివరణ అంతంతరం ప్రతి అక్రమ నిర్మాణంను ఉపేక్షించేది లేదని, తప్పని సరి చర్యలు తీసుకుంటామని కమిషనర్ నాగమణి పేర్కొన్నారు. ఎవరైనా సరే మున్సిపల్ చట్ట ప్రకారం అనుమతులు పొంది నిర్మాణాలు చేసుకోవాలని లేని యెడల తగు ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి వస్తదని ఆమె అన్నారు. కీసరలో పెద్దమ్మ వద్ద సర్వే నంబర్ 19,20లలో అక్రమ నిర్మాణం దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. అనుమతులు లేక పోతే మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తప్పవని కమిషనర్ నాగమణి అన్నారు.

## కాంగ్రెస్‌పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

**● జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి**



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని గురువారం జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో 10 సంవత్సరాలలో దౌల్తాబాద్ మండలాన్ని అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నీటూర్ నుండి హస్నాబాద్ వరకు బిటి రోడ్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కోసం పాటుపడుతుంటే బిఆర్ఎస్ నాయకులు అడ్డుకునేందుకు కుట్ర పన్నుతున్నారనీ ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మిగతా వారి కూడా రుణమాఫీ వర్తింపజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. దసరా తర్వాత రైతు భరోసా కింద పది ఎకరాల భూమి ఉన్న రైతులకు ఎకరాకు 15 వేలు సంవత్సరానికి రైతులకు ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధా చేసిందన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాయ మాటలు నమ్మి ప్రజలు రైతులు మోసపోవద్దన్నారు. దౌల్తాబాద్ మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు ప్రమోద్ రావు జంగం వీరన్న మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన స్పీకర్


చెక్కులను అందజేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09): వికారాబాద్ గ్రామీణ మండలానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ 15 కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ 14 చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ దేవి అవతారంలో దుర్గాదేవి



పరిగి మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): పరిగి పట్టణంలో దసరా శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారంలోని బాహర్ పేట్ హనుమాన్ దేవాలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారు 7వ రోజు శ్రీసరస్వతి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులు తీర్చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చింతలపల్లిలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**● పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**



పూడురు మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంత త కలుగుతుందని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరినట్లు తెలిపారు ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రైతులకు బాగా పంటలు పండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అమ్మవారి కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పాండు ముదిరాజ్, నాయకులు వీరన్న, హరికృష్ణ రెడ్డి, సత్తయ్య, లచ్చయ్య, రాములు, సిబి కృష్ణయ్య రాజు బాలు లక్ష్మణ్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, Bappan Nath, S/o Nripendra Chandra Nath, R/o H.No.1-68/2, Near Anganwadi School, Kandlakoya Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. Also mention in Aadhar Card and Pan Card my father original Name was Nripendra Chandra Nath. Unfortunately my father name wrongly mention as **NIPENDRA CHANDRA NATH** instead of NRIPENDRA CHANDRA NATH in my passport vide No.M2372140

# పోలీస్ వాల్ టోర్నమెంటులో విజేతగా నిలిచిన అజిత్ నగర్

- విజేతలను ప్రశంసించిన డిజిపి
- దారి తప్పుతున్న యువతను దారిలో పెట్టేందుకే మా ఫ్రెండ్లీ పోలీస్ల ప్రయత్నం అడిషనల్ డిసిపి విజయ్ కుమార్
- సమాజంలో నేర ప్రవృత్తిని తగ్గించాలంటే యువత పాత్ర కీలకం
- యువత జీవితంలో పోటీ తత్వాన్ని కలిగి ఉండాలి
- ఆటలు మానసిక ఉల్లాసానికి శారీరిక దృఢత్వానికి దోహదపడతాయి సీఐ పవన్ కుమార్ రెడ్డి







మొయినాబాద్ మేజర్ న్యూస్ :ఈ కంప్యూటర్ యుగంలో సెల్ ఫోన్లకు ఆన్లైన్ గేమ్ లకు అలవాటు పడి యువత చెడు వ్యసనాలకు లోనై దారి తప్పుతున్న యువతను దారిలో పెట్టేందుకే సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆదేశాలతో గ్రామాల్లోని యువతకు ఫ్రెండ్లీ పోలీస్ వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అడిషనల్ డిసిపి విజయ్ కుమార్ అన్నారు బుధవారం మండలంలోని చిలుకూరు రెవెన్యూ పరిధిలోగల కేజీ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ టోర్నమెంట్ కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ టోర్నమెంట్ లో మండల పరిధిలోని 15. గ్రామాలు 1.అప్పారెడ్డి గూడా2. ఎంకేపల్లి3. కనకమామిడి4.మొయినాబాద్ గ్రామం 5. కాశింభౌలి 6. పెద్ద మంగళారం 7.ఐఐటిఏ8. వెంకటాపూర్9. అజిత్ నగర్10. రెడ్డిపల్లి 11.చందానగర్ 12.సురంగల్13. శ్రీరామ్ నగర్ 14.చిన్నమంగళారం 15.మోత్కుపల్లి తదితర గ్రామాల నుండి యువకులు వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొన్నారు వీరిలో అజీజ్ నగర్ మొదటి బహుమతి రెడ్డిపల్లి రెండో బహుమతి చందానగర్ మూడో బహుమతి కనకమామిడి నాలుగో బహుమతి సాధించారు పోటీల్లో గెలుపొందిన వారికి అడిషనల్ డిసిపి విజయ్ కుమార్ సీఐ పవన్ కుమార్ రెడ్డి ఇలా చేతిలో మీదుగా మెమొంటోలను బహుకరించారు వాలీబాల్ పోటీలో గెలుపొందిన జట్టు సభ్యులను వారు ప్రశంసించారు ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆటలో గెలుపొందిన ప్రతి ఒక్కరూ గెలిచేందుకు ఎలాంటి ప్రతిభను కనిపరిచారో జీవితంలోనూ అదే పోటీ తత్వాన్ని కలిగి ముందుకు సాగాలని ఆయన తెలిపారు అరచేతిలో ప్రపంచాన్ని చూసే టెక్నాలజీ ఉన్న ఈ రోజుల్లో యువత పూర్తిగా సెల్ ఫోన్ లో లీనమై ఆన్లైన్ బెట్టింగులు ఒక్క డ్రగ్స్ దొంగతనాల లాంటి ఇతరత్రా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఉద్దేశంతో యువతను సన్మార్గంలో నడిపించేందుకు పోలీస్ శాఖ సైబరాబాద్ పరిధిలో ఉన్న అన్ని మండలాల్లో మీ గ్రామాల్లో యువకులకు వాలీబాల్ టోర్నమెంట్ క్రికెట్ టోర్నమెంట్ లాంటి ఇతరత్రా కార్యక్రమాల్లో నిర్వహించడం ద్వారా యువత చెడు అలవాటు నుంచి వారి దృష్టి మల్లుతోందని ఆయన అన్నారు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు పదవ తరగతి ఉత్తీర్ణులు కాగానే ప్రభుత్వ ఉద్యోగాలకు సెలెక్ట్ అయ్యేవారు అని అన్నారు ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలలో యువతకు ప్రతి ఆటల్లోనూ నైపుణ్యత మెలకువలు నేర్పే వారన్నారు ఇప్పుడు బ్లాక్ బోర్డ్ పైన చదువులు తక్కువ కంప్యూటర్ లో చదువులు ఎక్కువయ్యాయి దాంతో విద్యార్థులు చదువుకోవడానికి తల్లిదండ్రులు సెల్ ఫోన్లు లాప్టాప్ లు ఇప్పిస్తుంటే వారు చదువును పక్కనపెట్టి ఆన్లైన్ గేమ్లు అశ్లీల చిత్రాలు చూస్తూ చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు సమాజంలో శాంతి భద్రతలు పటిష్టంగా ఉండాలంటే పోలీసుల పాత్ర ఎంత కీలకమో గ్రామాల్లోని యువత అంతే కీలకమన్నారు ఆ ఉద్దేశంతోనే ప్రతి గ్రామంలోనూ( విపిఓ) విలేజ్ పోలీస్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు గ్రామంలో ఎవరికైనా ఏ సమస్యనైనా వచ్చినప్పుడు పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎవరైనా ఫిర్యాదు చేయాలంటే భయపడతారు లేదంటే గ్రామంలోని ఎవరో లీడర్ ను తీసుకుని వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు ఆ పరిస్థితి ఎవరికి ఉండొద్దనే ఉద్దేశంతో గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను ఏర్పాటు చేసి అతని ఫోన్ నెంబర్ విలేజ్ లో పెట్టడం జరిగిందన్నారు కాబట్టి యువత సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే గ్రామాలు బాగుపడతాయని ఆయన వారికి సూచించారు సీఐ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడవాసనాలను వదిలేసి ఆటల పట్ల దృష్టి సారించినప్పుడే తనలోని నైపుణ్యత బయటికి వస్తుందని అన్నారు ముఖ్యంగా మొయినాబాద్ మండల్ లో ఫామ్ హౌస్ కల్చర్ ఎక్కువ ఉన్నది కాబట్టి మత్తు పానీయాలకు దొంగతనాలకు అలవాటు పడకుండా యువత జాగ్రత్తగా ఉండాలన్నారు పదో తరగతి పూర్తయిన వెంటనే యువత అంతటితో తన చదువు అయిపోయినట్టు భావించకుండా సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకోవాలంటే తనలోని నైపుణ్యాన్ని వెలికి తీసినప్పుడే అది సాధ్యమవుతుందని ఆయన తెలిపారు గ్రామాల్లోని యువకులు గ్రామం పట్ల తమ కుటుంబం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో కేజీ రెడ్డి కళాశాల అడ్మిన్ రవి కిరణ్ పోలీస్ సిబ్బంది ఎస్సై ముజాఫర్ అలీ ఎస్సై నయీముద్దీన్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ అర్జున్ మహేశ్వర్ రెడ్డి నర్సింలు ఇర్షద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు
- భక్తులతో కిటకిటలాడుతున్న మండపాలు
- నోములలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహణ





మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) : దేవి నవరాత్రి ఉత్సవాలు మండల వ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని నోముల గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో ప్రతిష్టించిన అమ్మవారు బుధవారం సరస్వతీ దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామానికి చెందిన మాదరమోని నర్సింహ, కృష్ణ, కరుణాకర్ లు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారిని సీతారామాంజనేయ భజన మండలి అధ్యక్షులు బత్తుల నర్సింహ రెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ దండేట్కర్ రవి, మాజీ ఉపసర్పంచ్లు చింతకింది చక్రపాణి, దూసరి లావణ్య, గ్రామస్థులు సురేందర్ రెడ్డి, చింతకింది యాదగిరి, పెద్ద జంగయ్య, దూసరి జంగయ్య, రాచకొండ సత్యనారాయణ, గంట హనుమంతు, విజయ్ కుమార్, బత్తుల కరుణాకర్ రెడ్డి, మొకిల్ల బుచ్చిరెడ్డి, దండేట్కర్ శివలాల్, మాదరమోని యాదగిరి, దండు బాల్‌రాజ్, చింతకింది వీరేష్, పొలమోని విష్ణు, వల్లూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపల్‌లో బతుకమ్మ వేడుకలు




మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 09)ః బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్లోని మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వందన నగేష్, మీనా ముత్యాలు, జ్యోతి, శ్వేతబాల్‌రెడ్డి, లావణ్య, శైలజ, కో అప్షన్ సభ్యురాలు లక్ష్మీ, సినియర్ అసిస్టెంట్ రాధాకుమార్, టిఎంసి లక్ష్మీ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించాలి

–పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 9) ః పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వారి సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని యువనాయకులు పెద్దోళ్ల దయాకర్ అన్నారు. దసరా పండుగ సందర్భంగా రామన్నగూడ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు పెద్దోళ్ల దయాకర్ స్వంత డబ్బులతో నూతన వస్త్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయంటే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల వల్లనే అని, వారి సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## దుర్గామాతకు మునుకుంట్ల కుటుంబీకుల పూజలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో దేవీశర న్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపాన్ని బుధవారం గ్రామానికి చెందిన మునుకుంట్ల సత్యనారాయణమ్మ, వెంకటయ్యగౌడ్, కుటుంబసభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారి దీక్షా భక్తులు యాచారపు కాటంరాజుగౌడ్ ఆధ్వర్యంలో దీక్షా భక్తులు యాచారపు బిక్కుగౌడ్, మొకురాల మయాచారి,దండు కార్తీక్ గౌడ్, ఆదిమళ్ళ గిరి , యాచారపు శేఖర్ గౌడ్, బాలభక్తులు, గ్రామస్థులు, నాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మునుకుంట్ల కుటుంబీకులు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో ఆర్కపల్లి గ్రామస్థులంతా సుఖశాంతులతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం మునుకుంట్ల సత్యనారాయణమ్మ, వెంకటయ్యగౌడ్‌ల కుమారుడు నవీన్‌గౌడ్ పుట్టినరోజు సందర్భంగా అమ్మవారికి పూజతో పాటు భవాని ధీక్షా భక్తులకు బిక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల కుటుంబ సభ్యులు ప్రవీణ్‌గౌడ్, నవీన్‌గౌడ్, వినయ్‌గౌడ్. ఉత్సవకమిటి నాయకులు దండు శ్రీనివాస్‌గౌడ్, మురుపోజు లక్ష్మణాచారి, కడారి అంతిరెడ్డి, యాచారపు జంగయ్య, యాచారపు సంజీవ గౌడ్, యాచారపు రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూతగదాల విషయంలో 4 గురిపై కేసు నమోదు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09)ః పొలం విషయంలో ఘర్షణపడి ఒక వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన కుల్కచర్ల మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన హన్మంతురెడ్డి పోలంలో వేరుశనగ వేస్తున్నక్రమంలో పక్కపోలానికి చెందిన దాయాదులు చిన్నారెడ్డి, నర్సింహరెడ్డి, లక్ష్మమ్మలు కర్రలతో దాడి చేయడం జరిగిందని అదేక్రమంలో అక్కడకు వచ్చిన తిరుపతిరెడ్డి వీరికి మద్దతుగా మాట్లాడి బెదిరింపులకు పాల్పడటం జరిగిందని భాధితుడు హన్మంతురెడ్డి పిర్యాదు చేశారు. తలకు తీవ్రగాయం కావడంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించడం జరిగింది. ఈ మేరకు చిన్నారెడ్డి, నర్సింహరెడ్డి, లక్ష్మమ్మ, తిరుపతిరెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి పెర్కొన్నారు. పోలం సంబంధిత అంశాలలో చట్టప్రకారం నడుచుకోవాలని హింసాపద్ధతి సరైందికాదని ఎస్ఐ పెర్కొన్నారు.

## 2013 వేతన సవరణకు సంబంధించిన బాండ్ డబ్బులు చెల్లించని వారికి దసరా లోపు చెల్లించాలి

● టిజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్



పరిగి మేజర్ న్యూస్ (అక్టోబర్ 09)ః టీజీఆర్టీసి లో కొత్తకొత్త పద్ధతులు అవలంబిస్తూ ఆర్టీసీ ఉద్యోగులను అయోమయానికి, అసహనానికి గురిచేస్తున్నారని ఆర్టీసీకి ఎండీ గా సజ్జనార్ వచ్చిన తర్వాత ఆర్టీసీ ఉద్యోగులకు రావలసిన బకాయిలు కండక్టర్లకు ఒకసారి, డ్రైవర్లకు ఒకసారి,గ్యారేజ్ సిబ్బంది ఒకసారి డబ్బులు ఇస్తూ వివక్షకు గురి చేస్తున్నారని ఇటువంటి పద్ధతి మానుకోవాలని టిజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ను కోరారు. 2013 కు సంబంధించిన వేతన సవరణ బకాయి బాండు డబ్బులు ఏడిసి/కంట్రోల్లోర్స్ కు, క్లరికల్ సిబ్బందికి, సూపర్వైజర్లకు, ఆఫీస్ సిబ్బందికి,ఆసుపత్రి సిబ్బందికి,డాక్టర్లకు చెల్లించకపోవడం వివక్షకు గురిచేయడమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే డిపార్ట్మెంట్లో పని చేస్తున్న వారికి ఒక్కొక్క కేటగిరికి ఒక్కొక్కసారి డబ్బులు ఇస్తూ నిరుత్సాహానికి గురి చేయడం సరైన విధానం కాదన్నారు.ఇటువంటి విధానం ఆర్టిసి లో ఎప్పుడు జరగలేద న్నారు.వెంటనే స్పందించి దసరాలోపు మిగతావారికి కూడా 2013 సంబంధించిన వేతన సవరణ బాండ్ డబ్బులు చెల్లించాలని ఆర్టీసీ ఎండీ సజ్జానార్ ను డిమాండ్ చేశారు. ఎండి గారికి చిత్తశుద్ధి ఉంటే ఈ సమయంలో ఒకరోజు ఆర్టీసీ కి కలెక్షన్ వచ్చిన డబ్బులు అయితే మిగతా వారికి ఇవ్వవచ్చని అన్నారు.

## పారిశుద్ధ కార్మికుల బట్టలు, సబ్బులు నూనెలు, టవల్లు పంపిణీ

నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి




కార్మికులకు కానుకలు అందిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి.

కీసర,మేజర్న్యూస్ఃనాగారం మున్సిపాలీటీలో పారిశుద్ధ కార్మికులకు మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డిదసరా కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం బట్టలు, సబ్బులు, నూనెలు, టవల్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ కార్మికులు ఆరోగ్యపై తాము ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ నాగమణి, 14వ వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, 19 వ వార్డ్ కౌన్సిలర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు షఫీ, మేనేజర్ కె.చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



కరింగూడ గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ మండపం వద్ద చండి హోమంను వేదపండితులు వైభవంగా నిర్వహించారు. గణపురం రాంప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాల ని కోరుతూ హోమం జరిపించారు. హోమంలో దేవస్థాన చైర్మన్ దంపతులు దేశం రాజు గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

కీసర,మేజర్న్యూస్ః

# సాఫీసీదాగా సాగిన పీర్జాదిగూడ సర్వ సభ్య సమావేశం

● డా. బీఆర్ అంబెద్కర్ విగ్రహా ఏర్పాటుకు ఏకగ్రీవ ఆమోదం ● ప్రజాపాలన పేద, మధ్య తరగతి ప్రజల ఆమోదయోగ్యంగా ఉంటుంది ● ఎజెండాలో ప్రవేశ పెట్టిన 53 అంశాలకు సభ్యుల ఆమోదం ● పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్ వెల్లడి

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 09)ః ఆస్తి పన్నుల మదింపులో గృహ యజమానులకు ఊరట కల్గించే దిశగా సవరణలు చేపట్టాలని పిర్జాదిగూడ మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం బుధవారం మేయర్ అమర్ సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 53 అంశాలతో కూడిన ఎజెండాను మేయర్ సభ ముందుంచగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేశారు. కార్పొరేషన్లో భువన్ సర్వే-2022 ప్రకారం నివాస గృహాలపై ఆస్తి పన్నులు వడ్డించడంతో యజమానులు ఇబ్బందులు పడుతున్నారని, పారదర్శకత లోపించిందని పలు విమర్శలు వెలువడుతున్న నేపథ్యంలో వారికి లాభం కలిగించే విదంగా హేతు బద్ధంగా పన్నులు విదించేందుకు సవరణలకు మేయర్ ప్రతిపాదించడంతో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అదే విదంగా నగరంలో నల్లా బిల్లులు జలమండలి ప్లాట్ల వారీగా వసూళ్ళు చేస్తున్నదని, దీంతో యజమానులపై అధిక భారం పడుతోందని ఆందోళన వ్యక్తమయ్యింది. దానికి బదులుగా జీహెచ్ఎంసీలో అమలవుతున్న విదంగా మీటర్ రీడింగ్ పద్దతి అమలులోకి తేచ్చే విదంగా మార్పులు చేయాలని జలమండలికి సూచించాలని తీర్మానించారు. నగరంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వి గ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదం తెలుపుతూ దీనికి మున్సిపల్ కమిషనర్ సహకారం అందించాలని కోరారు. నగరంలో ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. దోమల నివారణకు ప్రతి రెండు డివిజన్లకు కలిపి ఓ ఫాగింగ్ మిషన్ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. నగర ప్రధాన రహదారుల శుభ్రతకు స్వీపింగ్ మిషన్ కొనుగోలుకు అవసరమైన అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్మికులపై పని భారం తగ్గడమే కాకుండా వారి భద్రతకు ఆస్కారం ఉంటుందని కౌన్సిల్ అభిప్రాయపడింది.ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర రావు, డీఈ సాయినాద్ గౌడ్, రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, టీపీవో సుకన్య, జలమండలి పీర్జాదిగూడ విభాగం మేనేజర్, మున్సిపల్ వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమవేశంలో మాట్లాడుతున్న మేయర్ అమర్ సింగ్



సమావేశంలో పాల్గొన్న కార్పోరేషన్ కౌన్సిల్ సభ్యులు

# అక్రమ సంబంధం.. వ్యక్తి అనంత లోకాలకు...

● చంపి జలపాతంలో పారేసిన నలుగురు వ్యక్తులు
● 12 రోజులైనా లభించని మృతదేహం
● ఆచూకీ కోసం కర్ణాటక, తెలంగాణ పోలీసుల వెతుకులాట

కోటపల్లి,మేజర్న్యూస్ (అక్టోబర్ 09):ఓ మహిళ అక్రమ సంబంధంతో ఓ వ్యక్తిని చంపిన కర్ణాటక రాష్ట్రం జాడి మల్కాపూర్, సంగాపూర్ వద్ద ఉన్న జలపాతంలో పారేసిన శవం ఎంతవరకు ఆచూకీ లభించకపోవడం పోలీసులకు సవాలుగా మారింది. మండల పరిధిలోని అన్న సాగర్ గ్రామానికి చెందిన ఈ.శ్రీకాంత్ అనే వ్యక్తి సెప్టెంబర్ 25వ తేదీ ఇంట్లో నుంచి వెళ్లిన వ్యక్తి ఇంటికి తిరిగి రాకపోగా సెప్టెంబర్ 28వ తేదీ శ్రీకాంత్ తండ్రి నర్సింలు కోటపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా. మ్యాన్ మిస్సింగ్ కేసును నమోదు చేసుకొని కోటపల్లి ఎస్సై స్రవంతి దర్యాప్తును ప్రారంభించారు.. ఇంతలోనే కోటపల్లి గ్రామానికి చెందిన బందెయ్య ఎస్సై స్రవంతికి ఫోన్ చేసి శ్రీకాంత్ను చంపింది మేమే అంటూ నలుగురు ఒప్పుకున్నారని ఫోన్ చేయగా.. బందయ్య ఇంటి వద్దకు చేరుకున్న ఎస్సై స్రవంతి అన్న సాగర్ గ్రామానికి చెందిన మల్లేశం, కోటపల్లి గ్రామానికి చెందిన అంజయ్య, జిన్నారం గ్రామానికి చెందిన మొల్ల బందేల్లి, అదే గ్రామానికి చెందిన బంటు బందెల్లి లను విచారించగా.. అందులో మల్లేశం అనే వ్యక్తి అనితతో అక్రమ సంబంధం పెట్టుకోగా అంతకుముందే అనిత తో అక్రమ సంబంధం ఉన్న శ్రీకాంత్ మమ్మల్ని చంపుతానని బెదిరించడంతో ఎలాగైనా మమ్మల్ని చంపుతాడని మల్లేశం ప్లాన్ చేసుకుని శ్రీకాంత్ ని చంపేందుకు మరో ముగ్గురి సాయం తీసుకొని, వేసుకున్న ప్లాన్ ప్రకారం గడిచిన 25వ తేదీన బాగా మద్యం తాగించి చంపి జాడి మల్కాపూర్, సంగపూర్ జలపాతంలో వేసినట్లు ఒప్పుకున్నారు. ఈ సంఘటనలో ఒప్పుకున్న నలుగురితో పాటు అనితను కూడా ఈనెల నాల్గవ తేదీ రిమాండ్ చేసి జైలు తరలించారు. భారీ వర్షాలు ఉండడంతో పారవేసిన శవం ఇప్పటివరకు లభించకపోగా మంగళవారం 8వ తేదీ ధారుర్ సిఐ భీమ్ కుమార్, కోటపల్లి ఎస్ఐ స్రవంతిలు కర్ణాటక పోలీసుల సాయం తీసుకుని డ్రోన్ కెమెరాలు, గజ ఈత వాళ్ళతో జలపాతంలో శవం కోసం గాలించిన ఆచూకీ లభించలేదని పోలీసులు తెలిపారు. మరో రెండు రోజుల్లో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కచ్చితంగా శవాన్ని బయటకి తీస్తామని ధారూర్ సీఐ భీమ్ కుమార్, కోటపల్లి ఎస్సై స్రవంతిలు తెలిపారు.



డ్రోన్, గజ ఈతగాల్ల సాయంతో జలపాతంలో శవం కోసం వెతుకుతున్న పోలీసులు.

# సోషల్ మీడియా అదనుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లు

● జిల్లా సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్ డిఎస్పి ప్రశాంత్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(అక్టోబర్ 09)ఃసోషల్ మీడియను అదునుగా చేసుకొని నేరగాళ్లు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని జిల్లా సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్ డిఎస్పి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఎక్కువగా ఈ మధ్య కాలంలో పదవి విరమణ పొందిన అధికారులకు టార్గెట్ గా చేసుకొని అందినంత లాగుతున్నారని చెప్పారు. జిల్లా సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్ (డి4సి), వికారాబాద్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్లో పదవి విరమణ పొందిన అధికారులకు సైబర్ సేఫ్టీ అండ్ సెక్యురిటీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......,

అవగాహన సదస్సును రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు ఎలా చేపట్టాలి, ఎలాంటి నియమాలు పాటించాలి, సైబర్ నేరాలను ఎలా గుర్తించాలి, ఎలా అప్రమత్తం అవ్వాలనే విషయాలను వివరించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రశాంత్ రెడ్డి.



సమావేశంలో పాల్గొన్న రిటైర్డ్ ఉద్యోగులు.

# అమ్మవారి కరుణాకటాక్షలతో అంత సుభిక్షంగా ఉండాలి

## ★జల్ పల్లి మున్సిపాలిటీలో దుర్గామాత పూజలో కేఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09):అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు.దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డితో కలిసి జల్ పల్లి మున్సిపాలిటీలో పర్యటించారు. జల్ పల్లి, శ్రీరామ కాలనీలో దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.మండపంలోని కమిటీ సభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని శాలువాతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కేఎల్ఆర్ మాట్లాడుతూ.అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.అలాగేహైదరాబాద్ నగరంలో చెరువులు కాపాడి భవిష్యత్ తరాలకు భూగర్భజలాల కొరత లేకుండా సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని గుర్తు చేశారు. హైడ్రా విషయంలో రాద్ధాంతం, విపక్షాల దుర్బుద్ధికి,జ్ఞానోదయం కలిగించి సద్బుద్ధిని ఇవ్వాలని సరస్వతి మాతను కేఎల్ఆర్ కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయం ఛైర్మన్ కప్పటి పాండురంగారెడ్డి, జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కౌన్సిలర్ బుడమల యాదగిరి, పందెం కొండల్ యాదవ్, కె లక్ష్మీనారాయణ, యుసుఫ్ ఖాద్రీ, రవి కుమార్, నవీన్ గౌడ్, శ్రీను, అరుణ్ సాగర్, భూపాల్ రెడ్డి, అందుగుల సత్యనారాయణ, పుట్టగళ్ల జగన్, మదన్ పాల్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఎస్పీ జిల్లా ఇంచార్జిగా దొడ్డి శ్రీనివాస్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 09) ః బహుజన సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జిగా ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామానికి చెందిన న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ నియమితులయ్యారు. బుధవారం బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇబ్రం శేఖర్, గుండెల ధర్మేందర్, గ్యార జగన్‌ల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో దొడ్డి శ్రీనివాస్ నియామకాన్ని ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు లింగం, పానుగంటి ప్రవీణ్, జిల్లా మహిళా కన్వీనర్ కంబాలపల్లి శాంత, నాయకులు అబ్రహం లింకన్, ఇందుమంతి, గుండె శ్రీనివాస్, చిత్రం కృష్ణ, సాయిరామకృష్ణ, జి. బాలయ్య, సొంటె శ్రీనివాస్, అబ్బి జగన్, ఎర్ర రాధాకృష్ణ, చెన్నయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంచాల సీఐగా ఎ మధు బాధ్యతలు స్వీకరణ



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): మంచాల పోలీస్ స్టేషన్ నూతన సీఐగా ఎ మధు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ లాలయ్య, ఏఎస్ఐ సతీష్, స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం సీఐ మధు విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. పేకాట, జూదం, అక్రమంగా నడుస్తున్న బెల్టు షాపులు, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన బాబ్య నాయక్ ఉప్పల్ ట్రాఫిక్ కు బదిలీపై వెళ్లారని తెలిపారు.

## కోర్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 09): ఆమనగల్ పట్టణంలోని జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో బుధవారం బతుకమ్మ సంబురాలను జ్యుడీషియల్ కోర్టు ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను కోర్టు ఆవరణలో ఉంచి న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, మహిళలు సంఖ్యలో పాల్గొని బతుకమ్మలతో సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపల్లి జగన్, ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు అండేకార్ యాదిలాల్, కోర్టు సూపరింటెండెంట్ మురళికృష్ణ, రంగారెడ్డి జిల్లా కోర్టు ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ పాల్గొని సంబురాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామకృష్ణ, శేఖర్, విజయ్, సంతోష్, గణేష్, మల్లేష్, కొప్పు కృష్ణ, బిక్కినాయక్, దేవేందర్, శ్రీనివాస్, పోలీసులు, కోర్టు ఉద్యోగులు, సిబ్బంది తదితరులున్నారు.

## శ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయ వార్షికోత్సహాలు

### ★రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 09):వనస్థలిపురం ప్రశాంత్ నగర్ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం అమ్మవారి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమా ఆటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మున్సిపాలిటీల టి యు ఎఫ్ ఐ డి సి ఛైర్మన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆదిభట్ల మున్సిపల్ ఛైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి రాగుల వెంకటేశ్వర రెడ్డి ఆలయ కమిటీ ఛైర్మన్ సమిరెడ్డి భుజంగ రెడ్డి తో పాటు కాలనీ పెద్దలు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు విచ్చేసిన అతిధులకు శాలువతో ఘనంగా సత్కరించారు.

## బాలాపూర్ ఎస్హెచ్ఓ భూపతి బదిలీతో...పోలీసు స్టెషన సిబ్బంది వీడ్కోలు




బాలాపూర్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 09): రంగారెడ్డి జిల్లా బాలాపూర్ పోలీస్ స్టేషన్ కు ఎస్ హెచ్ ఓ గా గతంలో బాధ్యతలు భూపతి చేపట్టి సాధారణ బదిలీలో భాగంగా భువనగిరి సిసిఎస్ పదోన్నతి పొందారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సైలు సిబ్బంది పూలమాలతో సత్కరించి ఘన వీడ్కోలు తెలిపారు. బాలాపూర్ సీఐగా పనిచేసిన భూపతి మాట్లాడుతూ... బాలాపూర్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన తీపి జ్ఞాపకాలు మెమరీ వేసుకుంటూ పోలీస్ స్టేషన్ సిబ్బందితో పంచుకున్నారు. ప్రతి ఒక్కరూ మీ సేవలు మెమరీ వేసుకుంటూ గుర్తుంచుకుంటామని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఏఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 9) ః చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి పంచామృతాభిషేకం, పుణ్యవచన, రాత్రి 7గంటలకు మంగళహారతులు, సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి సింహ వాహనంపై భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది.

## శ్రీ సరస్వతిదేవి అలంకారముగా భక్తులకు దర్శనం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోంబరు 09): దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీలలితత్రిపుర సుందరిదేవి అలంకారముతో భక్తులకు దర్శనం ఇచ్చిరు.బుధవారం ఉదయం సుప్రభాత సేవ, పంచామృత అభిషేకము, సహస్ర నామార్చన,శ్రీ సూక్త హోమాం మంత్రపుష్పం,తీర్ధప్రసాద వితరణ, కుంకుమార్చన , మహామంగళహారతి, తదితరు కార్యక్రమాలు నిర్వహించారు.పూజ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అల్లే కుమార్, మాజీ ఛైర్మన్ లు పోతర్ల సుదర్శన్ యాదవ్, మునగాపాటి నవీన్, సుధీర్‌గౌడ్, శ్రీనివాస్,శంకర్, నవీన్,సురేష్ అన్నదానం అల్లే సుజాత సత్తయ్య,ఈఓ మురళీకృష్ణ, అర్చకులు వీరేశం, రాజు, జగదీష్ పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న రవినాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోబరు09): తుక్కుగూడ మున్సిపాలిటీలోని నేడు జరగబోయే సద్దుల బతుకమ్మ పండుగ ముగింపు కార్యక్రమానికి ముస్తాబు అవుతున్న సూరన్ చెరువు ప్రాంగణ ంలో పనులను బుధవారం కౌన్సిలర్ రవినాయక్ సరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భక్తులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కమీషనర్ వెంకట్‌రాంతో ఫోన్‌లో సమాచారం అడిగి తెలుసుకున్నారు.

# భక్తమార్కాండేయ ఆలయంలో కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రోత్సవాలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 09): ఆమనగల్లు మున్సిపాలిటిలోని భక్తమార్కండేయ దేవాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపంలో 7వ రోజు దుర్గామాత సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు, పద్మశాలీ సంఘం నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అప్పం రాఘవ, ఉదయశ్రీ, మసున మురళీధర్, మానస దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా సరస్వతీదేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత ఎదుట చిన్నారులకు అర్చకులు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి, పద్మశాలీ సంఘం నాయకులు ఎంగలి బాలకృష్ణ, అప్పం శ్రీను, ఎంగలి రమేష్, ఎంగలి యాదగిరి, రాఘవేందర్, తిరుపతయ్య, బోడ లింగం, సోమశంకర్, చంద్రమౌళి, శ్రీధర్, నిరంజన్, చిలుకూరి అంజనేయులు, ఎంగలి ప్రసాద్, మహిళా సభ్యులు అలివేలు, లతశ్రీ , ఉదయశ్రీ , ఎంగిలి రమ్యశ్రీ , సుజాత, లీలావతి, పద్మ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

# సకల దేవతలకు నిలయం గోశాల

● గ్రామీణ ప్రాంతాలలో గోశాల ప్రారంభించడం అభినందనీయం
● చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి
● ఘనపూర్‌లో గోశాల ప్రారంభం





సమావేశంలో మాట్లాడుతున్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): సకల దేవతల నిలయంగా గోశాలలు ఉంటాయని గ్రామీణ ప్రాంతాలలో గోశాలను ప్రారంభించడం అభినందనీయమని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన గోశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రాణి ఏదైనా అమ్మ ప్రేమ లో ఎలాంటి మార్పు ఉండదు. ఇందుకేనేమో ఆవును గోమాత అనేది. గోమాత అంటే జీవి కాదు. నాలుగు కాళ్ళ మీద నడిచే ధర్మం గోమాత శోకిస్తే భూమాత శపిస్తుంది ప్రకృతిమాత పగబట్టి మనల్ని శిక్షిస్తుంది అని మన పూర్వికులు గోవును గోమాత అని స్తుతించేవారు. గోమాతను గొప్ప సంపదగా ఎంచి వారు దైవంగా ప్రార్థిస్తూ వచ్చారు. గోమాతను పూజిద్దాం గోమాతను పోషిద్దాం మన సంస్కృతిని కాపాడుకుందాం మనం సర్వశుభాలు పొందుదాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ బూనేటి, బిజెపి జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, ఓబిసి మొర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, ఆధ్యాత్మికవేత్త భాస్కర యోగి, బిజెపి జిల్లా నాయకులు ఘనపురం వెంకటయ్య గౌడ్, సౌమ్య రెడ్డి, గాదె మహిపాల్ ముదిరాజ్, కుల్కచర్ల బిజెపి మండల అధ్యక్షుడు సూర్యకాంత్, చౌడాపూర్ మండల అధ్యక్షుడు బందయ్య, పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, వివిధ గ్రామాల భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రథం సంస్థ ఆధ్వర్యంలో గణిత సంబరాలు



దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): దోమ మండల పరిధిలోని కొండాయిపల్లి గ్రామంలో ప్రథం సమస్త ఆధ్వర్యంలో ఒకటి నుండి 5వ తరగతి గల విద్యార్థులకు గణితం యొక్క మేళా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు వారి వారి స్థాయిలకు అనుగుణంగా గణిత స్టాలను ఏర్పాటు చేశారు. చతుర్విధ ప్రక్రియలు, నంబర్ గేమ్స్, టేబుల్స్ , టర్కీ గేమ్స్ ప్రైమ్ నెంబర్ గేమ్స్, భిన్నాలు స్పోర్ట్స్ మొదలగు గణిత క్రియలను సాధించడం కోసం వారికి తెలియకుండానే గణిత సామర్థ్యాలు తెలుసుకోవడం కోసం ఆటల రూపకంగా మేళా నిర్వహించారు. అదేవిధంగా గణితం అంటే భయం పడేటటువంటి విద్యార్థులు ఈ యొక్క మేళా ద్వారా సులువుగా నేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది అని, ఎలాంటి భయభ్రాంతులకు లోను కాకుండా ఎంతో ఉత్సాహంగా మొదలగు కొత్త గణిత అంశాలను వాలంటీర్ల సహకారంతో నేర్చుకోవడం మంచిది అని ప్రథం సభ్యులు జిల్లా కోఆర్డినేటర్ ఎం వెంకటయ్య సార్, ఎస్ ఆర్ జి బాల్రాజ్ సార్ మండల కోఆర్డినేటర్ పి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చీఫ్ విఫ్ గా బాధ్యతలు చేపట్టిన పట్నం మహేందర్ రెడ్డి

● పెద్ద ఎత్తున హాజరైన ప్రభుత్వపెద్దలు, ఇతరులు




చీఫ్ విఫ్‌గా బాధ్యతలు చేపట్టిన పట్నం

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): మాజీ మంత్రి, ప్రస్తుత ఉమ్మడి రంగ రెడ్డి జిల్లా ఎమ్మెల్సి పట్నం మహేందర్ రెడ్డి బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ గా బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం కొన్ని నెలల క్రితమే చీఫ్ విఫ్ గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చినప్పటికి బాధ్యతలు చేపట్టడంలో ఆలస్యం జరిగింది ఎట్టకేలకు పట్నం మహేందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. శాసన మండలిలో చీఫ్ విఫ్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, యాదయ్య, ఎమ్మెల్సి కోదండ రామ్ రెడ్డి, పట్నం సతీమణి సునీత రెడ్డితో పాటు జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్కా, చెల్లెలు అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

● అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 09):తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మామూలుగా పూలతో దేవుళ్ళను పూజిస్తామని, కాగా పూలనే దేవతగా కొలిచే పండుగ బతుకమ్మ పండుగని చెప్పారు. అలాంటి గొప్ప పండుగ మన తెలంగాణకు స్వంతమని తెలిపారు. బతుకమ్మ అందరి పండుగని అన్నారు. పేద-ధనిక, చిన్నా-పెద్ద అనే తేడా లేకుండా మహిళలందరు కలిసి ఒకేచోట ఆడి పాడే తొమ్మిది రోజుల పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. బతుకమ్మ పండుగను అందరు ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు.

## మోత్కూర్‌లో నవరాత్రి ఉత్సవాలు





దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09): దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో బోనమ్మ ఆలయంలో దుర్గ మాత నవరాత్రి ఉత్సవాల భాగంగా బుధవారం నాడు సరస్వతి అవతారం సందర్భంగా ఆలయంలో పూజ చేసి, గ్రామంలోని చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేయించి తీర్థ ప్రసాదాలు అందించిన దేవాదాయ కమిటీ చైర్మన్ శ్రీమతి శ్రీ రాజేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో పురోహితులు శ్రీకాంత్, మేడిశెట్టి మల్లేష్,వారాల భాస్కర్, గెరిగెంటి కృష్ణయ్య,కటికే మల్లేష్,ఆనంద్, లింగయ్య,దోమ నర్సింలు,మోగుల య్య, జనగామ మల్లేష్, జీడి శంకరయ్య,సీత్య నర్సింలు, అమర్నాథ్ రెడ్డి,శివ కుమార్, రాఘవేందర్,చంద్ర శేఖర్, యాదయ్య,చెన్నకేశవులు, సారంగి, అంజిలయ్య, వెంకటయ్య,యాదగిరి,రవి కుమార్,శివప్రసాద్,నరేష్, నర్సింలు, ఆంజనేయులు, దేవాదాయ కమిటీ సభ్యులు,చిన్నారుల తలిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు రాష్ట్ర కార్యవర్గంలో యాలాల్‌కు దక్కిన అరుదైన గౌరవం

● మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి హర్షం



యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): మండలం బుధవారం హైదరాబాద్ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన కార్యవర్గంలో యాలాల మండలానికి చెందిన ఎనిమిది మంది కరుడుగట్టిన సంఘం కార్యకర్తలకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కింది అన్నారు. మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాములు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర శాఖ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు రాష్ట్ర శాఖలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా మొగులయ్య, దేవేందర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి లక్ష్మయ్య, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కిష్టమ్మ రాష్ట్ర కార్యదర్శి పరమేశ్వరమ్మ, ప్రభాకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరంగా పిఆర్టియు తోడ్పాటునందిస్తుందని సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలియజేశారు. ఈ,కార్యక్రమంలో యాలాల మండల ప్రాథమిక సభ్యులు,మండల కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర శాఖ సమావేశాలను విజయవంతం చేశారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్‌లో దుర్గామాత పూజలో మాజీ ఎంపీపీ మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్



యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): మండలం కేంద్రంలో దేవీ శరన్నవరాత్రో త్సవాల్లో భాగంగా విద్యుత్ సబ్‌స్టేషన్ లో సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత పూజ కార్యక్రమ ంలో పాల్గొన్న యాలాల్ మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు,మాజీ జడ్పీటిసి సిద్రాల శ్రీనివాస్, ఏఈ రవి ఈ కార్యక్రమంలో యాలాల లైన్ మెన్ కుర్వ రాములు, ఉప్పరి యాదయ్య, ప్రవీణ్ కుమార్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు



మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ నగర పాలక సంస్థ 25 వ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కమ్యూనిటీ హాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారిని నగర మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించిన అనంతరం శ్రీ మాత సేవ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో డివిజన్ కాలనీ ల అధ్యక్షకార్యదర్శులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గడ్డపై కాన్షీరాం కలలను నెరవేరుస్తాం...

- ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహరాజ్
- వికారాబాద్‌లో ఘనంగా కాన్షీర్షాం 18వ వర్ధంతి వేడుకలు




కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం.

వికారాబాద్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 09):తెలంగాణ గడ్డపై కాన్షీరాం కలలను నెరవేరుస్తామని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహరాజ్ తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహుజన రాజకీయ యోధుడు మాన్యశ్రీ కన్షీరామ్ 18వ వర్ధంతి సదస్సుబుధవారం వికారాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... కాన్షీరామ్ భారతదేశంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజల కష్టాలను చూసి ఈ కష్టాలకు పరిష్కారం ఏంటని పరిశీలించి డాక్టర్ అంబేద్కర్, మహాత్మ పూలే పుస్తకాలను చదివి ప్రేరేపితుడై బీసీ,ఎస్సీ,ఎస్టీ 90 శాతం మంది ప్రజల అనగారిన బతుకులు మార్చడానికి తన కుటుంబాన్ని తన సుఖాలను వదులుకొని కఠోర దీక్షతో భారత దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలబడ్డారని తెలిపారు. ఈ దేశంలో సామ్రాట్ అశోక చక్రవర్తి సమతా రాజ్యం నిర్మాణం చేయాలని పోరాటం చేశాడు కానీ తను మధ్యలోనే మరణించడంతో ఆ యొక్క ఆశయాన్ని డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ గడ్డపై ధర్మ సమాజ్ పార్టీ ద్వారా కాన్షీరాం యొక్క కలలను నెరవేరుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కో కన్వీనర్ శ్రీనివాస్ మహరాజ్, మండల కన్వీనర్లు వెంకటేష్,సత్యం,రాజు, అశోక్, మల్లేష్,కరీం,తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ఎస్జీటీ(టిఎం) స్పోర్ట్స్ కోటాలో 1:1 ఫైనల్ లిస్టులో జరిగిన తప్పులను సవరించాలి

- స్పోర్ట్స్ సర్టిఫికేట్ లేని వారికి ఫైనల్ లిస్టులో పేరు చేర్చడం అన్యాయం
- డీఎస్సీ ఎస్జీటీ(టిఎం) స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు
- డీఈఓకు వినతిపత్రం అందజేసిన అభ్యర్థులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 09):డీఎస్సీ ఎస్జీటీ(టిఎం) స్పోర్ట్స్ కోటాలో 1:1 ఫైనల్ లిస్టులో జరిగిన తప్పులను సవరించాలని డీఎస్సీ ఎస్జీటీ(టిఎం) స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు డిమాండ్ చేశారు. బుధవారం వారు ఈ సమస్యపై డీఈఓ రేణుకాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....1:3 వెరిఫికేషన్ లిస్టులో లేని వారి పేర్లు 1:1 ఫైనల్ లిస్టులో రావడం ఏంటని ప్రశ్నించారు. స్పోర్ట్స్ సర్టిఫికేట్ లేని వారికి ఫైనల్ లిస్టులో పేరు చేర్చడం అన్యాయమన్నారు. అదే విధంగా ఒక పోస్టును జనరల్ ర్యాంకు వారితో భర్తీ చేయడం విరుద్ధమని వారు పేర్కొన్నారు. కావున వెరిఫికేషన్ అయిన వారిలో మెరిట్‌ను చూసి భర్తీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు స్వాతి,జగ్గుబాయి, శివనీల,శ్రీలత,స్వాతి,తదితరులు పాల్గొన్నారు.



డీఈఓ వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం.

# 30ఏళ్ల పైబడిన వారి ఇంటికి వెళ్లి స్క్రీనింగ్ చేసి వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించాలి

- డిఎంహెచ్ఓ డా.పల్వాన్ కుమార్ వెల్లడి




సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 09):30ఏళ్ల పైబడిన వారి ఇంటికి వెళ్లి స్క్రీనింగ్ చేసి వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించాలని డిఎంహెచ్ఓ డా.పల్వాన్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన డాక్టర్ అబ్దుల్ వాసే డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ ద్వారా డిఎంహెచ్ఓ మీటింగ్ హాల్‌లో అసంక్రమిత వ్యాధులు ( రక్త పోటు, మధుమేహము, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం మరియు ఇప్పటికే అసంక్రమిత వ్యాధుల బారిన పడి చికిత్స పొందుతున్న వారికి ఉచితంగా వారి ఇంటి వద్దనే మందుల పంపిణి మరియు దీర్ఘకాలంలో ఈ వ్యాధుల వలన అధిక నష్టం జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్ మాట్లాడుతూ..... అసంక్రమిత వ్యాధులు( జీవనశైలి వ్యాధులు)వలన మార్బిడిటీ మరియు మరణాల రేటు అధికంగా ఉందని, వీటిని 50% మేరకు తగ్గించడం కోసం 30 సంవత్సరాల వయసు పైబడిన వారందరికీ ఇంటింటికి వెళ్లి స్క్రీనింగ్ చేసి వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేసినట్లయితే ఈ మరణాలను వీలైనంత మేర తగ్గించవచ్చునని తెలిపారు. అందుకోసం గత ఏప్రిల్ నెల నుండి మన జిల్లాలో 30 సంవత్సరాల వయసు పైబడిన వారందరికీ జీవనశైలి వ్యాధుల స్క్రీనింగ్ చేయబడుతుం దన్నారు. మన జిల్లా పరిధిలో4 లక్షల 29 వేలమంది 30 సంవత్సరాల వయసు పైబడిన వారున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే 25 శాతం మందికి స్క్రీనింగ్ పూర్తి చేయబడి ఒదని,వచ్చే ఫిబ్రవరి నాటికి మిగతా 75% మందికి స్క్రీనింగ్ చేసే విధముగా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మిగతా వారందరికీ స్క్రీనింగ్ చేయడం కోసం సిబ్బందికి కావలసిన నైపుణ్యాలు మరియు ఆవశ్యకత గురించి సిబ్బందికి వివరించినట్లు ఆయన తెలిపారు. పూర్తి లక్ష్యం నెరవేరే వరకు పీహె చ్‌సిల వారిగా వారం వారం సమీక్షిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిబి పోగ్రాం అధికారిని డాక్టర్ నిరోషా , డీఈఎంఓ వి.శ్రీనివాసులు,కోఆర్డినేటర్లు రేణు కుమార్, జయరాం, జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవఖానాలు, పల్లె దవఖానాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు,ఎంఎల్‌హెచ్‌పిలు,పర్యవేక్షిక సిబ్బంది,ఎఎన్ఎంలు మరియు డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న వైద్యాధికారులు.

## పేద ప్రజలకు సీఎం రిలీఫండ్ కొండంత అండ

### షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్



సిఎమ్ రిలీఫండ్ చెక్కులను అందజేస్తున్న నాయకులు

కొందుర్గు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) :
పేద ప్రజలకు సీఎం రిలీఫండ్ కొండంత అండగాఉంటుందని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. బుదవారం షాద్‌నగర్ శాసన సభ్యులు క్యాంపు కార్యాలయంలో ముట్పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు కనకమామిడి అంజయ్య ఆద్వర్యంలో సిఎమ్ రిలీఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసాగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేవిధంగా కృషి చేయాలని వివరించారు. కొనింటి శ్రీధర్ రూ.60వేలు,బుచ్చయ్యచారి రూ.44 వేలు కావలి సునీల్ రూ.31వేలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆపద సమయంలో ఆసరాగా నిలుస్తుందని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమ్‌రెడ్డి. మామిడిపల్లి రవి, నర్సింహులు, గోపాల్, శ్రీశైలం, కాంతంరెడ్డి, జితేందర్, తదితరులు పాల్గోన్నారు.

## 28 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న పోలీసులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09): అక్రమంగా తరలిస్తున్న 28 క్వింటాళ్ల రేషన్ బియ్యం వాహనాన్ని పటుకున్న ఘటన కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి చెందిన ఎండి జాహంగీర్, ఎక్వాయి పల్లి గ్రామానికి చెంది పాండు అను వారు గత కొన్ని రోజులుగా కడ్తాల్ మండలంలోని పలు గ్రామాలలో తిరిగి ప్రజల వద్ద ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యం లబ్దిదారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతుంటారు. బుధవారం జాహంగీర్ తన అశోక్ లీలాండ్ వాహనంలో 28 క్వింటాళ్ల రేషన్ బియ్యంను మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామానికి చెందిన జగన్‌మోహన్‌కు ఎక్కువ ధరకు అమ్మడానికి తీసుకెళ్తుండగా కందుకూరు పోలీస్‌స్టేషన్ ఎస్ఐ సైదులు,సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తుండగా రేషన్ బియ్యంతో కూడి వాహనం అని గుర్తించి వాహనాన్ని పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, బియ్యాన్ని తీసుకెళ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## పేదల సంక్షేమానికి సీఎం రిలీఫ్ ఫండ్‌లు వరం

### – ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09) : సీఎం రిలీఫ్ ఫండ్‌లను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పీరంచెరువు సంగం సిటీ కాలనీకి చెందిన సయ్యద్ అబ్దుల్ రషీద్‌కు రూ.60 వేల చెక్కును ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజల కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌లను అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు అండగా ఉంటామని వివరించారు. ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్‌లను ఉదారంగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మహమ్మద్ అమీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ్‌పై దాడి చేసిన ఆదిత్య బైక్ జోన్ యజమాని సీతారాం

● అడ్డగోలుగా పెట్రేగిపోతున్న ఆదిత్య బైక్ జోన్ యాజమాన్యం ఆగడాలు ● ఈఎంఐ కట్టలేదని యువకునిపై దాడి చేసిన వైనం ● ఉదయం ఉదయ్‌పై దాడిచేసిన సీతారాం... సాయంత్రం మృతిచెందిన బాధితుని తల్లి ● బాధితుడు మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు ● పలు సెక్షన్ల కింద కేసు నమోదు



ఆదిత్య బైక్ జోన్

మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 9) :అవసరాలు..... జల్సాలు.... ఇతర పరిస్థితులకై పలువురు యువకులు, పెద్దలు అప్పటికప్పుడు డబ్బులు అవసరం కావడంతో వారి అవసరాన్ని ఆసరాగా చేసుకుంటుంది మేడ్చల్ పట్టణంలోని ఆదిత్య బైక్ జోన్. ఈ బైక్ జోన్‌లో ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసిన వారు సదరు బైక్ జోన్ కు నెలవారి పద్ధతిలో డబ్బులు చెల్లించే విధంగా ఒప్పందం చేసుకుని వారికి ద్విచక్ర వాహనం అప్పజెప్పి వారి నుంచి ఆదిత్య బైక్ జోన్ నిర్వాహకులు అధిక వడ్డీకి ఆజ్యం పోస్తుండటంతో పలు కుటుంబాల బతుకులు ఛిద్రం అవుతున్నాయనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.


ఆదిత్య బైక్ జోన్ నిర్వాహకుడు సీతారాం

విద్యార్థులు, యువకులు, చిరు వ్యాపారులను టార్గెట్ చేసుకొని మేడ్చల్ పట్టణంతో పాటు చుట్టు ప్రక్కల మండలాల నుంచి ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి వచ్చిన అమాయకులకు ప్రలోభపెట్టి అడ్డమైన తిప్పలు పెట్టడమే కాకుండా ఒక నెల ఈఎంఐ కట్టకున్న ఇంటి వద్దకు వెళ్లి నానా హంగామా సృష్టిస్తారు ఈ ఆదిత్య బైక్ జోన్ యాజమాన్యం. అధిక వడ్డీ పర్సంటేజీతో ద్విచక్ర వాహనాలకు లోన్లు ఇస్తూ సరైన సమయానికి తీసుకున్న ఈఎంఐలు చెల్లించకపోతే వారి వారి కుటుంబాల బతుకులను ఆదిత్య బైక్ జోన్ నిర్వాహకుడు సీతారాం, సీతారాం కిందిస్థాయి సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ముఖ్యంగా యువకులు వారి కుటుంబ పోషణ కోసం తీసుకున్న వాహనాల విషయంలో ఒక్కరోజు గడువు దాటినా ఆదిత్య బైక్ జోన్లో ద్విచక్ర వాహనాలు తీసుకున్న వారిపై బైక్ జోన్ యాజమాని సీతారాం, నిర్వాహకులు ప్రతిసారి వినియోగదారుల పల్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా సీతారాం నోటికి ఎంత వస్తే అంత తిడుతూ దాడి సైతం చేస్తాడు అనడానికి బాధితుడు ఉదయ్ సాక్ష్యం. వినియోగదారుల అవసరాలను ఆసరా చేసుకున్న ఆదిత్య బైక్ జోన్ యాజమాన్యం చేస్తున్న అరాచకాలు అంతా ఇంత కావని పలువురు బాధితులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనంపై లోన్ తీసుకున్న వారు నెల వాయిదా సరైన సమయానికి చెల్లించకుండా ఒక్కరోజు దాటిన ఇంటికి ఉదయం ఆరు గంటలకే వెళ్లి పరువు తీస్తున్నారు. దీంతో పాటు ఆ రోజు వచ్చినందుకు ఫైనాన్స్ కలెక్షన్ ఏజెంట్ల రోజు ఖర్చులు వసూలు చేసుకుని వెళ్ళిపోతారు. ఆదిత్య బైక్ జోన్ లో ద్విచక్ర వాహనంపై లోన్ తీసుకున్న వారు సరైన సమయంలో కట్టకపోవడంతో వారిపై మరింత ఒత్తిడి తీసుకు వస్తుండటంతో తీసుకున్న వారు తీవ్ర ఒత్తిడికి గురై మనోధైర్యం కోల్పోయి అనేక అనర్థాలకు దారీ తీసే మార్గంలో పలువురు కొట్టుమిట్టాడుతూ వారి జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారు. ఆదిత్య బైక్ జోన్ నిర్వాహకుడు సీతారాం వేధింపుల బారిన పడి పచ్చని కుటుంబాలు వీధిన పడుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆదిత్య బైక్ జోన్ నిర్వాకుడు సీతారాంపై ఇప్పటికే పలు మార్లు పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోవడంతో మరింత రెచ్చిపోయి బైక్ జోన్ వ్యాపారాన్ని మూడుపువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు.


బాధితుడు ఉదయ్

**ఉదయ్‌పై దాడి చేసిన సీతారాం :**

ఈఎంఐ చెల్లించలేదని యువకునిపై దాడి చేసిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. భద్రాచలానికి చెందిన ఉదయ్ మేడ్చల్ పట్టణంలోని వినాయక నగర్ కాలనీలో తన తల్లి, సోదరునితో కలిసి నివాసం ఉంటున్నారు. స్థానికంగా ఆదిత్య బైక్ జోన్లో వాయిదా పద్ధతిలో గతంలో బైక్ కొనుగోలు చేసి మూడు ఈఎంఐలు చెల్లించలేదు. కాగా, ఉదయ్ తల్లి యశోద గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యానికి గురి కాగా సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఉదయ్ అక్కడే ఉండి తల్లికి చికిత్స చేయిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఆదిత్య బైక్ జోన్ యజమాని సీతారాం అసిస్టెంట్ నవీన్ రెడ్డి సోమవారం ఉదయం అక్కడకు చేరుకొని ఉదయ్ ను మేడ్చల్ పట్టణంలోని తన బైక్ జోన్ వద్దకు తీసుకువచ్చాడు. తన తల్లికి ఆరోగ్యం బాలేదని, సీరియస్ గా ఉందని చెప్పినా వినిపించుకొని సీతారాం తనపై ఇష్టం వచ్చినట్టు పిడుగులు గుద్దుతూ దాడి చేసినట్లు బాధితుడు ఉదయ్ మేడ్చల్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉదయ్ తల్లి చికిత్స పొందుతూ సాయంత్రం ఈ క్రమంలోనే తల్లి సోమవారం సాయంత్రం కన్నుమూసింది. తల్లికి ఆరోగ్యం క్షీణించిందని చెప్పినా కర్కశంగా వ్యవహరించిన ఆదిత్య బైక్ జోన్ యజమాని సీతారాంపై చర్యలు తీసుకోవాలని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

**కేసు నమోదు చేసిన మేడ్చల్ పోలీసులు :**

ఆదిత్య బైక్ జోన్ యజమాని సీతారాం దాడి చేసిన విషయంపై బాధితుడు ఉదయ్ మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారించిన మేడ్చల్ పోలీసులు సోమవారం 137(2), 126(2), 115(2), రెడ్ వీత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**(నోట్ : ఆదిత్య బైక్ జోన్ వారి వేధింపులపై మరో కథనం)**

# మేడ్చల్ కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు








మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09)ః
పూలనే దేవతగా భావించి పూజించే పండుగ బతుకమ్మ పండుగ, అలాంటి బతుకమ్మ పండుగను గత ఏడురోజులుగా ఎంతో ఉత్సహంగా జరుపుకుంటున్నామని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియ అన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఎస్సీ సంక్షేమ, షెడ్యూలు తెగలు, విద్యా, పౌర సరఫరాల శాఖల ఆధ్వర్యంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం సమక్షంలో బుధవారం ఘనంగా బతుకమ్మలను తయారు చేసి కలెక్టరేట్లోని మహిళ అధికారులు, సిబ్బందితో కలిసి డిఆర్ఓ ఆనందోత్సహాలతో బతుకమ్మ ఆటలు ఆడారు. మహిళలందరు బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో సంతోషంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి అభివృద్ధి శాఖ అధికారి గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు వినోద్ కుమార్,సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి,డిఆర్డీవో సాంబ శివరావు, మత్స్య శాఖ అధికారిణి పూర్ణిమా సింఘ్, కలెక్టరేట్ ఏవో రాంమోహన్, ఐటీఐ ల కన్వీనర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

● పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్




మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 09)ః పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్ అభివర్ణించారు. నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో వారి సేవలు అమోఘమైనవని అన్నారు. దసరా పర్వదినం నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో బుధవారం పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత కోసం వారి శ్రమ. సేవలు వెలకట్టలేనివన్నారు. పీర్జాదిగూడ నగరాన్ని అద్దంగా అందంగా తీర్చిదిద్దుతున్న శ్రమ జీవులకు ఏమిచ్చినా తక్కువేనని అన్నారు. వారి సంక్షేమం, ఆరోగ్యం. భద్రత కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండదండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు, డివిజనల్ ఇంజనీర్ సాయినాధ్ గౌడ్, శానిటేషన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం డిఎ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

● జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి. తుల్జారాం గౌడ్



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09)ః పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం డిఏలు పెండింగ్ లోని వివిధ శాఖల బిల్లులను వెంటనే విడుదల చేయాలని వికారాబాద్ జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి. తుల్జారామ్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ టి ఎస్‌జిఎల్ సప్లమెంటరీ వేతనాలు సరెండర్ లీవ్‌లు గత పిఆర్సి బకాయిలు మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన వారికి పెన్షనరీ బెనిఫిట్స్ తదితర వేలాది బిల్లులు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ సంబంధితుల ఖాతాల జమ కావడం లేదని ఆయన వివరించారు వివిధ శాఖల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత ఐదు నెలల నుండి పెండింగ్ లో ఉన్నాయని వారికి వెంటనే జీతాలు మంజూరు చేయాలని ఆయనప్రభుత్వాన్ని కోరారు ఇటీవల ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు విజ్ఞప్తి చేశామని ఆయన తెలిపారు.

# బహుజన బాంధవుడు కాన్సీరామ్


కాన్షీరామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 9):
బహుజన బాంధవుడు మాన్యశ్రీ కాన్షీరామ్ అని అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు అన్నారు. కాన్షీరామ్ వర్ధంతి సందర్భంగా బుధవారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం దక్కినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని చాటి చెప్పిన కాన్షీరామ్ ఆశయ సాధన కోసం కృషి చేద్దామన్నారు. సామాజిక పరివర్తన కోసం తన జీవితాంతం పని చేసిన మహోన్నత వ్యక్తి కాన్సీరామ్ అని కొనియాడారు. బహుజనులకు రాజ్యాధికారం జరగాలంటే బహుజన రాజ్యాధికారంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాయిలు, వెంకటయ్య, కె.సాయిలు, యం.శ్రీనివాస్, ఏ.సాయిలు, చిన్నయ్య, అంజిలప్ప, అశోక్, వెంకట్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

## ★మేజర్ న్యూస్‌తో మానసిక వైద్యనిపుణులు డాక్టర్ మహేంద్ర కుమార్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09): దైనందిన జీవితంలోని వేగం,పరుగు,టార్గెట్లు ఇక వ్యక్తి మానసిక ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో చూస్తూన్నాం. ఈ సందర్భంగా స్థానిక వైద్యులు,ప్రముఖ మానసిక వైద్యనిపుణులు డాక్టర్. మహేంద్ర కుమార్‌రెడ్డిని బుధవారం 'మేజర్‌న్యూస్' పలకరించింది.

మేజర్‌న్యూస్:ప్రపంచ మానసిక దినోత్సవం గురించి చెప్పండి

డాక్టర్: ముందుగా నేనొక సంఘటన గురించి వివరిస్తాను. రెండు రోజులు కిందట కరీంనగర్ జిల్లాలోని ఆర్టీసీ బస్సులో ఆర్టీసీ బస్ డిపోలో ఒక కండక్టర్ నైట్ డ్యూటీ చేశారు. సిబ్బంది కొరతతో పై అధికారులు వ రుసగా మార్నింగ్ డ్యూటీ కూడా వేయడంతో కుంగుబాటుకు గురైలో బీపీతో పడిపోగా హస్పిటల్‌కు తీసుకెళ్ళే సరికి మరణించాడు. ఇది పని ప్రదేశాలలో మానసిక ఒత్తిడితో మనిషి మరణం వరకు తీసుకెళ్తుంది.

మేజర్‌న్యూస్ : 2024 సంవత్సరంలో ప్రపంచ మానసిక దినోత్సవం థీమ్ ఏమిటి

డాక్టర్: 2024 సంవత్సరంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం థీమ్ లో భాగంగా పని ప్రదేశంలో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవాల్సిన అవసరం ఎంతైన ఉంది.

మేజర్ న్యూస్: ఈ థీమ్ ప్రాముఖ్యత ఏమిటి

డాక్టర్: ఈ థీమ్ పనిచేసే ప్రదేశాలలో మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం అవసరమని, ఆందోళన, ఒత్తిడి బర్న్ అవుట్ వంటి సమస్యలు తగ్గించడం అవసరమని చూచిస్తుంది.

మేజర్‌న్యూస్ : పనిచేసే ప్రదేశాలలో మానసిక ఆరోగ్యాన్ని చూసుకోవడం ఎందుకు అవసరం

డాక్టర్: మనం ఎక్కువ సమయం పనిచేసే ప్రదేశాలలో గడుపుతాము దాదాపు 60 శాతం జనాభా సరైన వాతావరణంలో లేకపోతే ఆందోళన ఒత్తిడి వంటి మానసిక సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ఇవి ఉత్పాదకతను తగ్గిస్తాయి. మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం ఉద్యోగాలు, సంస్థలు అభివృద్ధికి సహకరిస్తుంది.

మేజర్ న్యూస్: పని ప్రదేశాలలో మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు ఎం చేయాలి

డాక్టర్ : ఉద్యోగ సంస్థలు ప్రభుత్వాలు పౌర సమాజం ఉద్యోగుల కోసం మానసిక ఆరోగ్యంపై స్పష్టమైన సంభాషణ లను ప్రోత్సహించడం మానసిక ఆరోగ్య సేవలకు ప్రాప్యత కల్పించడం వంటి చర్యలు తక్షణం తీసుకోవాలి

మేజర్‌న్యూస్: స్త్రీల మానసిక ఆరోగ్యం మీద థీమ్ యొక్క ప్రభావం

డాక్టర్: జెండర్ వివక్షతో పోరాటం పలు పరిశోధనల ప్రకారం మహిళలు తమ కార్యస్థలాల్లో వివక్షను లేదా హరాస్‌మెంట్ వంటి సమస్యలను అధికంగా ఎదుర్కొంటారు. ఈ అంశాలు వారి మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. ఈ రోజును పురస్కరించుకుని కార్యస్థలాలలో స్త్రీలకు సురక్షితమైన మరియు మద్దతు ఉన్న వాతావరణాన్ని సృష్టించేందుకు చర్చలు జరగడం ముఖ్యమైనది. స్త్రీల గంటలకు మద్దతు చాల మంది స్త్రీలు కుటుంబ బాధ్యతలు పర్సనల్ కేర్ మరియు ప్రొఫెషనల్ పనులను బ్యాలెన్స్ చేయడానకి ఒత్తిడి ఎదుర్కొంటున్నారు.

అవగాహన: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం వంటి ఆరోగ్యాన్ని ప్రోత్సాహించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. స్త్రీలు ఎక్కువగా ఇతరులతో తమ సమస్యలను పంచుకునే అవకాశాలు కల్పించడం వారి ఆత్మస్థైర్యాన్ని పెంచడం కూడా ప్రధాన లక్ష్యం

# టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా ఎన్నిక... రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి

## ★ పలువురు నేతల తోపాటు నియోజకవర్గ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ అభినందించారు

బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 09): హైదరాబాద్ టెలిఫోన్ అడ్వైజరి కమిటీ సభ్యుడిగా రామకృష్ణారెడ్డి నియమితులైన సందర్భంగా పలువురు నేతలు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు అభినందించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ యువమోర్చా అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి టెలిఫోన్ అడ్వైజరీ సభ్యులుగా నియమించిన శుభ సందర్భంగా బుధవారం నాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి రాష్ట్ర ఓబీసీ మధ్య కార్పోరేషన్ బిజెపి సభ్యత్వ నమోదు ఇన్చార్జి బడంగ్పేట్ మాజీ సర్పంచ్ నడికుడి యాదగిరి కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు డైరెక్టర్ తోటా ప్రతాపరెడ్డి, మంత్రి మహేష్, నిమ్మల రవికాంత్ గౌడ్, యాతం



వెంకటేష్, గూడూరు శేఖర్ రెడ్డి, తోట ఆరేందర్ రెడ్డి, గడ్డం శ్రీకాంత్ రెడ్డి, మూతకాని యాదగిరి, కే అరవింద్, ప్రవీణ్ గౌడ్, పవన్, మధు, తేజ, శివ, మహేందర్, భారతీయ జనతా పార్టీ బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# దుర్గ మాత పూజలో పాల్గొన్న నాయకులు







బాలాపూర్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 09): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనప్రియ మహానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గ మాత నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా పూజలు నిర్వహించిన కార్పొరేషన్ 31వ డివిజన్ స్థానిక కార్పొరేటర్లు కొంతం విజయలక్ష్మి రాజు, బంధుమిత్రులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సిర్ల హిల్స్ లోని దేవీ నవరాత్రులు ఉత్సాహాలు నిర్వహించి ప్రత్యేక పూజలు 27వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, జిల్లెల్లగూడా శ్రీకృష్ణ సంఘం అసోసియేషన్ దాసరి నారాయణ కాలనీ దేవీ నవరాత్రుల ఉత్సవాలలో బిఆర్ఎస్ అర్కల కామేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.... యావత్ తెలంగాణ ప్రజలందరు మీర్పేట్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుఖశాంతులుగా ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల భక్తులు యువకులుపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్, ఓటర్ ఐడి సరళిని ప్రారంభించిన కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09):ఆధార్ కార్డ్, ఓటర్ ఐడిలలో తమ పేరు చిరునామాను సరి చేసుకోవాలని జల్ పల్లి మున్సిపాలిటీ 21వ వార్డు కౌన్సిలర్ షేక్ ఫమిద అఫ్జల్ అన్నారు. బుధవారం ఆధార్, ఓటర్ ఐడి సరలిని వాదియే ముస్తఫాలో తన కార్యాలయంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా షేక్ అఫ్జల్ మాట్లాడుతూ.వాదియే ముస్తఫాలోని ఆధార్, ఓటర్ ఐడిలలో తమ పేర్లు చిరునామాలను సరి చేసుకోవాలని ప్రజలకు సూచించారు.అందుకుగాను తన కార్యాలయంలో ఆధార్, ఓటర్ ఐడికి సంబంధించి అధికారులను ఏర్పాటు చేశామన్నారు.

# దుర్గామాత సేవలో మున్సిపల్ సిబ్బంది



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీ యంగ్ ఇండియన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత సేవలో పాల్గొన్న మున్సిపల్ సిబ్బందిని కమిటీ సభ్యులు మండపంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పి గోపాల్, నాగరాజు, సతీష్, హరి,దీపక్, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, సుదర్శన్, శ్రీనివాస్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ రతన్, సూపర్వైజర్ బి కుమార్, మున్సిపల్ వర్కర్లు తదితరులు ఉన్నారు.

## మర్రి హనుమంత్ రెడ్డి తల్లి మాతృమూర్తి ఆత్మకు శాంతి కలగాలి

### ★వెంకటమ్మ చిత్రపటానికి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఘన నివాళి



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 09): కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మర్రి హనుమంత రెడ్డి తల్లి ఇటీవల మరణించడంతో వెంకటమ్మ చిత్రపటానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి నివాళి అర్పించారు. నాదర్గుల్ తోట యాటా రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన దశదినకర్మ లో కాంగ్రెస్ నాయకులతో పాటు కెఎల్ఆర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... హనుమంత్ రెడ్డి తల్లికి ఆత్మశాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని లక్ష్మారెడ్డి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మర్రి లింగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పుట్టగళ్ల జగన్, పెతుల ఆనందరెడ్డి ,బంగారు అశోక్, శేఖర్, వెంకటేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, సామా వరుణ్ రెడ్డి, సుభాన్ యాదవ్, సహా కుటుంబ సభ్యులు నాదర్గుల్ వాసులు పాల్గొని నివాళులర్పించారు.

## బాలాపూరులో నూతనగా ఎస్ హెచ్ ఓ బాధ్యతలు చేపట్టిన ఎం. సుధాకర్



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 09):బాలాపూర్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ( సీఐ)గా ఎం సుధాకర్ బాలాపూర్ పోలీస్ స్టేషన్లో బుధవారం నాడు చార్జి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణ భవిష్యత్తులో జరిగే పండుగల దృష్ట్యా జరిగే వివిధ అభద్రత కారణాలను నిర్మూలిం చేందుకు తన వంతు కృషి చేస్తానని సుధాకర్ మీడియాకు తెలిపారు. సుధాకర్ తమ విధి నిర్వహణలో మీడియా సహకా రాలు ఉండాలని తెలిపారు.

# రావినారాయణ రెడ్డి కాలనీలో ఘనంగా చేగువేరా జయంతి వేడుకలు



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (అక్టోబర్-09) : అబ్దుల్లాపూర్ మెట్ మండలం, రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేస్-3 భూ పోరాట కేంద్రంలో విప్లవ వీరుడు కామ్రేడ్ చేగువేరా 57వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాది రెడ్డి ముఖ్య అతిదులిగా హాజరై చేగువేరా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పేరు వింటే చాలుప్రపంచంలో చాలామందికి రక్తం గర్వంతో ఉప్పొంగుతుందన్నారు. ఆయన పేరు వింటేనే యువకుల్లో తెలియని వైబ్రేషన్ మొదలవుతుందన్నారు. ఆయన ఆలోచనలు ఆశయాలు ఆవేశం ఎంతోమంది యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. తెగింపే ఊపిరైన రోజు విప్లవం మొదలవుతుంది బానిసత్వాన్ని ప్రశ్నించి తిరగబడిన రోజు పోరాటమే బలమవుతుందన్నారు. ధైర్యమే ఇంటిపేరుగా చరిత్రలో పేరు నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఒకరి కాలికింద బానిసలా నీచంగా బ్రతికే బదులు లేచి నిలబడి ప్రాణం విడిచిపెట్టడం మేలని సూచించాడన్నారు. ప్రపంచవ్యాప్తంగా విప్లవకారుడనగానే చే గువేరా పేరే అందరికీ గుర్తుకొస్తుందన్నారు. ఆయన పేరే ఓ ఆశాజ్యోతి ఆయన చేసిన పోరాటం నేటికి చాలా మందికి ఆదర్శమని, తమ పోరాటానికి స్ఫూర్తి ఆయనేనని చాలా మంది అంటారన్నారు. నేటికీ చే గువేరా క్యూబా, దక్షిణ అమెరికా దేశాలలో ఎన్నో కోట్ల మందికి ఆశాజ్యోతి ఇప్పటికీ ఆయన ప్రపంచంలో ఎందరికో ఆదర్శం అందుకే భారత్‌లో యువకుల టీ-షర్టులపై, వాహనాల పైన చేగు వేరా ఫొటోను వేయించు కుంటారు లండన్‌లో యువకులు వేసుకునే జీన్స్‌పై చే ఫొటోలు సర్వసాధారణం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆయనకు ఎంతో మంది అభిమానులున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, %ూశీ% జిల్లా అధ్యక్షులు మధు, %ూ×ూశీ% జిల్లా ఉపాధ్యక్షులు, అబ్దుల్లాపూర్ మండలం అధ్యక్షులు భూక్యా వినోద్ నాయక్, %ూఅఎట% మండల అధ్యక్షులు సంజీవ మరియు %జజూఅ% మండల నాయకులు కేతరాజు నరసింహ, నారాయణరెడ్డి, నిరంజన్, గణేష్, వీరేష్, నరేష్, %ూఅంట, ూఅఎట% సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సే మాకు ముఖ్యం... మార్కెట్‌కి వచ్చే ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి





అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్, (అక్టోబర్-09): బాటసింగారంలోని గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం మొదటి పాలకవర్గ సమావేశం జరిగింది. మొట్ట మొదటగా నూతనంగా వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి...గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి ధన్యవాదములు తెలియచేస్తూ తీర్మానం చేయడం జరిగింది.

పాలకవర్గం సభ్యుల అనుమతితో మూసి ప్రక్షాళన చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు తెలియచేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ మూసి తీర ప్రాంత రైతులకు మూసి ప్రక్షాళన చేయడం ద్వారా రైతులకు న్యాయం తో పాటు వారి కష్టాలు తీరుతాయని అన్నారు.

పండ్ల మార్కెట్ లో త్వరలో హమాలీలకు లైసెన్సులు ఇవ్వాలని, ఎవరైతే మార్కెట్ లో ఉండి కష్టపడి పని చేస్తున్నారో వారిని గుర్తించి వారికే లైసెన్స్ లు అందజేస్తామన్నారు. అదేవిధంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ గొడుగు కింద పనిచేస్తున్న రైతు బజార్లను %చీ=% నగర్ కూరగాయల మార్కెట్ రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతామని తెలపడం జరిగింది. సమావేశం అనంతరం మార్కెట్ ఆవరణలో మహిళా ఉద్యోగులు ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో పాలకవర్గం పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మార్కెట్ కి విచ్చేసిన పాలక సభ్యులకు పలువురు రైతులు మరియు వర్తకులు కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ ఛైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి మరియు వైస్ ఛైర్మన్ బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి గణేష్ నాయక్ ,నరసింహ..బండి మధుసూదన్ రావునవరాజ్‌గోవర్ధన్ రెడ్డి..వెంకట్ గుప్తాఇబ్రహీం..ప్రత్యేక అహ్వానితులు %ఖుఎం% ఛైర్మన్ చామ కృష్ణ రెడ్డి..తో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కుటుంబీకులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్న ఎల్.ఎన్.రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09): దేవీశరన్నవరాత్రోత్సవాలలో భాగంగా కడ్తాల్ మండల కేంద్రంలోని షిర్డీసాయి సత్యసాయి మందిరంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపాన్ని బుధవారం కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తన కుటుంబీకులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా ఉత్సవకమిటి సభ్యులు, స్థానిక భక్తులతో కలిసి వారు జ్ఞానసరస్వతీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మినర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ దుర్గమ్మ అనుగ్రహం చేకూరి ప్రజలంతా శాంతి సౌభాగ్యాలతో వరాజిల్లాలని ఆకాంక్షించారు. ప్రతియేటా దుర్గామాత ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటి నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్. ఎన్.రెడ్డి సతీమణి, కుమార్తె, కుమారుడు, స్థానిక భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబీకులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09): కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబీకులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర పొల్యూషన్‌బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్‌తో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంపిణీ చేసినట్లు ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులైన భాష కేతావత్ కిరణ్ వార్తావత్ రజిత తదితరులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తెల్గమల్ల జగన్, మాధారం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(అక్టోబర్ 09 ): బతుకమ్మ సంబరాలను మహిళలు ఆనందోత్సహాలతో జరుపుకోవాలని తుర్కయంజాల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ ఫంక్షన్ హాల్ లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఛైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి అధ్యక్షతన ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందికి సబ్బులు, నూనెలు, ఏకరూప దుస్తులు, దసరా బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ అనురాధ రాం రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య, కౌన్సిలర్లు మర్రి మాధవి మహేందర్ రెడ్డి, రేవల్లె హరిత యాదగిరి, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, నారని కవిత శేఖర్ గౌడ్, బొక్క రవీందర్ రెడ్డి,నక్క శివలింగం గౌడ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,ఇ.ఇ హరీష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీటీసీ గుండాల అశోక్ జన్మదిన వేడుకలు





షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 09 ) :షాబాద్ ఎంపీటీసీ గుండాల అశోక్ జన్మదిన దినోత్సవ సందర్భంగా వారిని శాలువా తో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్, రంగా రెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ పామెన భార్గవ్ ,దామర్లపల్లి మాజీ సర్పంచ్ బార్ల యాదయ్య , నరేండ్లగూడ మాజీ సర్పంచ్ ముక్కు రవి కుమార్ , మాణిక్యం , చెవిటి రవి , బండి ప్రభాకర్ , సతీష్ , నరేష్,అర్జున్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లెలగూడలో దేవి నవరాత్రుల ఉత్సవాలు



బాలాపూర్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 09): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ 39వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ మాధురి రమేష్ తోపాటు నవభారత్ యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ హరికాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త రమేష్,మీర్పేట్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు విచ్చేసిన అతిధులకు శాలువలతో ఘనంగా సత్కరించారు.

## సభ్యత్వ నమోదును విస్తృతం చేయండి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోబరు09): సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరగా ముగుస్తుందని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని బీజేపీ జాతీయ నాయకులు పాపయ్యగౌడ్ అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్ఎన్ గార్డెన్‌లో బీజేపీ మున్సిపాలిటీ శాఖ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మున్సిపాలిటీలో బీజేపీ సభ్యత్వం అత్యధిక నమోదు చేయాలని తెలిపారు.భారత దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన బీజేపీ విజయ సాధిస్తుందని , దేశ ప్రజలు బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.అన్ని సామాజిక వర్గాలను బీజేపీలోకి తీసుకురావాలని 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులను కూడ సభ్యతం ఇవ్వలని అన్నారు.అనంతరం తుక్కుగూడ ఛైర్ పర్సన్ బగిగెల హేమలత రాజుగౌడ్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజమోని రాజుముదిరాజ్, బీజేపీ నాయకులు కటికల అంజనేయులు ,తలారీ శ్రీనివాస్,జె మాధవరెడ్డి, కృష్ణాగౌడ్,బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్,నార్లకంటి బాలరాజ్, ఎడ్ల శ్రీశైలం, నార్లకంటి శ్రీకాంత్,మల్లెపు నర్సింగ్‌రావు, తలారి దయానంద్, చిలుక కృష్ణా, విజయ్, శాపురం ప్రశాంత్, యాదయ్య, కె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ నియమకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి – మద్దిలేటి మాదిగ




గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09) : ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోవడం ఏంటని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మద్దిలేటి మాదిగ అన్నారు. దీనికి నిరసనగా బుధవారం శంషాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో భాగంగా చాకలి ఐలమ్మ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాదిగ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు మాదిగల వర్గీకరణ అనుకూల తీర్పు ఇచ్చిన క్రమంలో దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తామని నిండు సభలో తెలిపినప్పటికీ దాన్ని అమలు చేయకపోవడం దారుణమన్నారు.దీనికి తోడు 11,062 టీచర్ పోస్టులను వర్గీకరణ కాక ముందే ప్రకటించడం మాదిగ జాతికి తీరని అన్యాయం చేసిందని అన్నారు. వర్గీకరణ చేసిన అనంతరం ఉపాధ్యాయ పోస్టులను ప్రకటించాలని ఆయన డిమాండ్‌చేశారు. లేని పక్షంలో రాష్ట్రమంతంటా ఎమ్మార్పీఎస్ నాయకులను కలుపుకొని తీవ్ర నిరసన తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్యాసారం శంకర్రావు మాదిగ, జిల్లా కార్యదర్శి పుట్టగారి గణేష్ మాదిగ, కట్ట జగన్ మాదిగ, రాసముల చిట్టిబాబు మాదిగ, కొత్తూరు రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

★మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

★కందుకూరులో దుర్గమాతకు ప్రత్యేక పూజలు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 09): అమ్మవారి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కందుకూరు గ్రామం, మండల కేంద్రంలో దుర్గమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కేఎల్ఆర్ మాట్లాడుతూ...నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అమ్మవారు సరస్వతి దేవి రూపంలో దర్శనం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.చదువుల తల్లి ఆశీస్సులు భవిష్యత్ తరాలపై ఉండాలని ఆక్షాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు సబావత్ కృష్ణ నాయక్, బొక్క భూపాల్‌రెడ్డి, సరికొండ మల్లేష్, సరికొండ పాండు, సౌడపు వెంకటేష్ గౌడ్, సరికొండ జగన్, బుక్క పాండురంగారెడ్డి, జగదీష్ , గాదే కుమార్,కొలను విజ్ఞేశ్వర్‌రెడ్డి,పాల్గొన్నారు.

## బాధిత కుటుంబీకులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 09): ఆమనగల్లు మున్సిపాలిటి పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు బాధిత కుటుంబీకులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.డి ఖాదర్ తెలిపారు. ఈ సందర్భంగా జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దుడ్డు సాయమ్మకు 20వేల రూపాయలు, పల్లె యాదయ్యకు 37వేల రూపాయలు, వెంకటమ్మకు 18వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జగన్ , వివిధ గ్రామాల కాంగ్రెస్ నేతలు, బాధిత కుటుంబీకులు పాల్గొన్నారని ఖాదర్ తెలిపారు.

## బతుకమ్మ పండుగను అందరూ ఘనంగా జరుపుకోవాలి

**మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్**





శంకరపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 9) బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకోవాలని శంకర్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం రోజున శంకరపల్లి లోని గీతా మందిరం ఆలయంలో ఆమె మహిళలందరితో కలిసి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకునే పండుగలలో ఒకటని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వం కూడా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అనురాధ రమేష్ , మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్‌కు గురైన గుర్తు తెలియని వ్యక్తి



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్గం 09) : డిగూడలోని ఆటో నగర్ కమాన్ సమీపంలో 44 వ నెంబర్ జాతీయ రహదారి వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తికి ఆక్సిడెంట్ జరిగిందని 100కి కాల్ రాగా...ఈ విషయం తెలిసి పోలీస్ పాట్రోలింగ్ సిబ్బంది వెళ్ళి చూడగా అక్కడ ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు సుమారు 50–55 సంవత్సరాల ఆక్సిడెంట్ గురై గాయపడ్డారని గమనించారు. ఆటో నగర్ కమ్మన్ దగ్గర అతడు నడుచుకుంటూ ఎన్‌హెచ్ 44 రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం శంషాబాద్ నుంచి షాద్‌నగర్ మార్గంలో వెళుతున్న వాహనం డ్రైవర్ అతివేగంతో, అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి అట్టి రోడ్డు దాటుచున్న మగ వ్యక్తికి ఆక్సిడెంట్ చేయగా ఫలితంగా ఆ గుర్తు తెలియని వ్యక్తి తలపై, కాళ్లపై రక్తస్రావం జరిగింది. అనంతరం ఫిర్యాదుదారుడు క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో ఉస్మానియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మరణించిన వ్యక్తి వయస్సు దాదాపు 50–55 సంవత్సరాలు మరియు బ్లూ కలర్ షర్టు మరియు గ్రే కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు తెలుపు రంగు గడ్డం మరియు పొడవైన జుట్టు కలిగి, అతడిని పరిశీలించగ అక్కడ చుట్టూ ప్రక్కల తెరిగే భిక్షగాడు లాగా ఉన్నడని అనిపించిందని తెలిపారు. ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునాము అని శంషాబాద్ ఇన్స్పెక్టర్ కె.నరేందర్ రెడ్డి తేలిపారు.

## మాజీ ఎస్సీఎస్టీ కమీషన్ సభ్యులు చిలకమర్రి నరసింహ అరెస్టు

శంషాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్మో 09) : జేబీఎం గార్డెన్స్, ముచింతల్ గ్రామానికి చెందిన మోహన్ రావ్ అనే వ్యక్తిని మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ల సభ్యులు కమర్రి నర్సింహ ముచ్చింతల్ గ్రామానికి చెందిన వ్యక్తి తన వాట్సాప్ ద్వారా ఫోన్ చేసి డబ్బులు ఇవ్వాలని బెదిరించినాడని అందుకుగాను గతంలో అతనికి మోహన్ రావు కొంత డబ్బులు ఇచ్చాడని, అయిన కూడా నర్సింహ మళ్ళీ ఫోన్ చేసి డబ్బులు ఇవ్వాలని బెదిరించినడాని, కావున అతని వేదింపులు తట్టుకోలేక మోహన్ రావు పిర్యాదు చేయగా చిలకమర్రి నరసింహను శంషాబాద్ రూరల్ పోలీసులు అరెస్టు చేసి విషయంపై కేసు నమోదు చేశారు. దాని దర్యాప్తులో భాగంగా నిన్న బుధవారం నర్సింహ ని అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. వైద్య పరీక్షల నిమిత్తం శంషాబాద్ లీమ్స్ వైధ్యులచే వైద్య పరీక్షలు నిర్వహించారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నదని శంషాబాద్ ఇన్స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తేలిపారు.

## సర్వే నెంబర్ 212/1 లో స్మశాన వాటిక స్థలాన్ని కాపాడి కాంపౌండ్ వాల్ నిర్మించాల

**ఆర్డీఓకు వినతి పత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (అక్టోబర్ 09) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి, కమ్మగూడ సర్వే నెంబర్ 212/1లో స్మశాన వాటిక కోసం కేటాయించిన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు వెంటనే స్వాధీనం చేసుకొని కాంపౌండ్ వాల్ ను నిర్మించాలని కోరుతూ బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య మాట్లాడుతూ తుర్కయంజాల్ రెవిన్యూ సర్వే నెంబర్ 212లో గత 15 సంవత్సరాల క్రితమే గ్రామ పంచాయతీలుగా ఉన్నప్పుడు రెవెన్యూ అధికారులు స్థానిక పాలకవర్గాలు సుందరయ్య కాలనీ, ఇందిరమ్మ కాలనీ,లక్ష్మీ నగర్ కాలనీ, మరియు కమ్మగూడ లోని వివిధ కాలనీలలో బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబీకులు నివసిస్తున్న ప్రాంతంలో స్మశాన వాటిక లేకపోవడంతో నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్మశాన వాటిక కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో దాని ఫలితంగానే సర్వేనెంబర్ 212లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని స్మశాన వాటిక కోసం కేటాయిస్తామని ప్రభుత్వం తరుపున హామీ ఇచ్చారన్నారు.దానికి సంబంధించి కాంపౌండ్ వాళ్ళు నిర్మించే విషయంలోను, ఆ స్థలాన్ని రక్షించే విషయంలోను అధికారులు మాత్రం అత్యంత నిర్లక్ష్యం వహించారన్నారు. అనేక మంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఇప్పటికే సుమారు ఎకరానికి పైగా అన్యాక్రాంతం చేశారని, ఆక్రమణలు చేసిన వారిపైన తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని ఆ స్థలాన్ని వెంటనే రీ సర్వే నిర్వహించి హద్దులను గుర్తించి కాంపౌండ్ వాల్ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ సిపిఎం బాధ్యులు డి.కిషన్, జిల్లా నాయకులు కె.జగన్, కె.శ్రీనివాస్ రెడ్డి, టీ.నర్సింహ, ఎం.సత్యనారాయణ,ఐ.భాస్కర్, కృష్ణ, జె. ఆశీర్వాదం, పొట్టేలు శ్రీనివాస్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి అనుగ్రహం ఉంటే అన్ని ఉన్నట్టే : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : జీవితంలో అన్ని ఆనందాలు, అవసరాలను తీర్చుకోవడానికి ప్రతి వ్యక్తికి డబ్బు అవసరమని, పురాణ గ్రంధాల ప్రకారం లక్ష్మీ దేవి సంపద, అదృష్టం దేవతగా పరిగణించబడుతుందని, లక్ష్మీదేవి అనుగ్రహం ఉంటే అన్ని ఉన్నట్లేదని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. మంగళవారం సాయంత్రం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ప్రశాంత్ నగర్ లో, 130 సుభాష్ నగర్ డివిజన్ మోడీ బిల్డర్స్ లలో నిర్వహించిన అమ్మవారి నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని అమ్మవారికి మహా హారతినిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ అష్టైశ్వర్యాలు ప్రసాదించే మహాలక్ష్మి అమ్మవారి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి మాజీ సర్పంచ్ చింతల దేవేందర్ యాదవ్, చింతా యాదవ్, గుబ్బాల లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి, చారి, హరిబాబు, విజయ భాస్కర్ రెడ్డి, మహేష్, రాజేష్, అనిల్ కుమార్, సీతారామరాజు, వెంకటేష్, రాము పాల్గొన్నారు.

## రాజశ్యామలాదేవి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే వివేకానంద



దుండిగల్ మేజర్ న్యూస్ : విద్య, వృుత్తి, వ్యాపారం, రాజకీయాలు అన్ని లక్ష్యాలలో విజయం సాధించడంలో రాజశ్యామలాదేవి అనుగ్రహం ఎంతో అవసరం అని, ఆ తల్లి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. బుధవారం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి లో ఆర్.కే ఎంటర్ప్రైజెస్ ఎర్త్ మూవింగ్ స్పేర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజశ్యామల యాగానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై శ్యామలాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రాజశ్యామలాదేవి కృుపతో చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ కృుష్ణ, అగ్రికల్చర్ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, గోపాల్ రెడ్డి, నిర్వాహకులు రాంబాబు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి మండల ఆర్యవైశ్య నూతన అధ్యక్షుడిగా దుద్దెల పుల్లయ్య ఏకగ్రీవం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్ పల్లి మండలానికి ఆర్యవైశ్య రాబోవు రెండు సంవత్సరాలకు అధ్యక్షుడిగా దుద్దెల పుల్లయ్యను ఏకగ్రీవంగా బుధవారం ఎన్నికయ్యారు. కూకట్ పల్లి మండల పెద్దలు చెరుకు కుమారస్వామి, ఉప్పల చంద్రశేఖర్, పూర్ణచందర్, హైదర్ నగర్ బస్తీ అధ్యక్షులు బిల్లకండి శ్రీధర్, రాఘువేంద్ర, అరవింద్, కూకట్ పల్లి బస్తి సంఘం అధ్యక్షులు మందుమూల రాజు, బుస శ్రీనివాస్, ఎల్లమబండ బస్తి అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్, మూసాపేట్ మాజీ అధ్యక్షులు లక్ష్మణ్, ఇతర పెద్దలు పాల్గొని దుద్దెల పుల్లయ్య ఎన్నో సంవత్సరాలు మండలానికి సేవ చేశారని, వారికి ఈ అవకాశం కల్పించాలని భావించి వారిని రాబోవు రెండు సంవత్సరాలకు అధ్యక్షుడిగా ఎన్నుకున్నామని తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ వద్ద భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలలో స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పోరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ పజ్జూరి పావనిరెడ్డి, నాయకులు వంజరి ప్రవీణ్,కుమారస్వామి,అన్నదాత రాహుల్ ఠాకూర్, బిఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి,సునీల్, చింటు, శ్రీనాథ్, మహేష్, పూసరమేష్, నిసార్ అహ్మద్ గోరి,దండెం నరేందర్,యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కాలనీ లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే కార్పొరేటర్ పర్యటన



ఆల్వాల్, మేజర్ న్యూస్ : కాలనీ లో నెలకొన్న సమస్యల పరిష్కా రమే ధ్యేయంగాఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శ్రీనివాస్ రెడ్డి బుధవారం సీనియర్ సిటిజెన్ కాలనీ లో హెచ్ ఎమ్ డబ్ల్యూ ఎస్ ఎస్ బి., మేనేజర్ కృుష్ణమా చారీ, ఎ. ఈ., అభిషేక్ లతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మురుగు కాల్వల నిర్మాణం, ప్రక్షాలన, రోడ్లను వెయ్యడం, పారిశుధ్యం, వర్షాలు పడ్డప్పుడు నీరు నిలిచిపోవడం వంటి సమస్యలు తమ దృుష్టికి వచ్చాయని, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో శేఖర్, రామా రావు,, సాజిద్, పద్మావతి, కలనివాసులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో, నిష్ట నియమాలతో రాజ శ్యామల యాగం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజలందరికీ మేలు జరగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అత్యంత భక్తి శ్రద్ధలతో, నిష్ట నియమాలతో రాజ శ్యామల యాగం చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం డి. పోచంపల్లి లో ఆర్కే ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ శ్యామల యాగానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఈ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజ శ్యామల యాగాన్ని నిర్వహించడం చాల సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఎంటర్ప్రైజెస్ ఎండి రాంబాబు, బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 'బతుకమ్మ అంటే ప్రేమలు'



బతుకమ్మ పై సికింద్రాబాద్ ఆర్ద్ర రాసిన కవిత ఇలా.. బతుకమ్మ నన్ను బాల్యంలోకి లాక్కెళ్తుంది!.. అక్కడ అమ్మను,గుడిని ,చెరువును చూపుతుంది!..బతుకమ్మ అంటే పూవులేకాదు..ప్రేమలు..బంధాలు!..ఇప్పుడ ు బతుకమ్మ అంటే నా పిల్లల తల్లే!..అమ్మ ఆనందానికి పిల్లల ఆరాటం..!...బతుకమ్మ చుట్టూ భక్తి ఆనందాలతో తిరిగే అమ్మను చూస్తూ పిల్లల చప్పట్లు!..అమ్మతో పాటు తాము స్టెప్పులేస్తూ..హర్షం!..బతుకమ్మ అంటే ఓ అనుబంధం.. బతుకమ్మ అంటే ప్రేమలు..బంధాలూ..!!(ఆర్ద్ర)–ముషీరాబాద్ ,మేజర్న్యూస్

## మైసిగండిలో వైభవంగా కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రోత్సవాలు

★సరస్వతీదేవీ అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన దర్గామాత

★ఆలయ ఫౌండర్ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళీ, కార్యనిర్వాహణాధికారిణి స్నేహలతల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు






కడ్తాల్, మేజర్న్యూస్ (అక్టోబర్ 09): కడ్తాల్ మండలం మైసగండి మైసమ్మ దేవత, శవాలయ, రామాలయ ప్రాంగ ణంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవ మండపంలో దేవీశరన్న వరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగు తున్నాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు సరస్వతీదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా ఆలయ ఫౌండర్ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళీ పంతూ, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతల ఆధ్వర్యంలో వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రోత్సవాలకు భక్తులు, వివిధ ప్రాంతాల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తరలివచ్చి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మైసమ్మ దేవాలయ అర్చక ఉద్యోగులు , వివిధ ప్రాంతాల భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్న్యూస్ (అక్టోబర్ 09): కడ్తాల్ మండలం గానుగుమర్లతాండ గ్రామపంచాయతి పరిధిలోని కానుగుబావితాండకు చెందిన ఇస్లావత్ బిచ్చి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ తాజా మాజీ జడ్పిటిసి సభ్యులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్నాయక్ స్థానక నాయకులతో కలిసి బిచ్చి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మృతురాలి కుటుంబీకులను పరామర్శించి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మండలంలోని రావిచెడు గ్రామానికి చెందిన కళావతి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్, సింగిల్విండో డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ సర్పంచ్ రాములు, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు, మార్కెట్కమిటి మాజీ డైరెక్టర్ లాయక్అలీ, మాజీ వార్డు సభ్యులు భీమన్, లక్ష్మణ్, నాయకులు మంగళపల్లి నర్సింహ్మా, లక్పతి, శ్రీను, రాజు, బిచ్యా, టిక్లాల్, కిషన్, చందర్, కోట్యా, పాండు, సేవ్య, లక్ష్మణ్, రవి, గోపి, శంకర్,రమేష్, నర్సింగ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బెజవాడ శిరీషకు సత్కారం



ముషీరాబాద్,మేజర్న్యూస్ : మూడు గిన్నీసు రికార్డులను సాధించిన బెజవాడ శిరీషకు దసరాపురస్కారాన్ని త్యాగరాయగానసభలో ప్రదానం చేసారు. అవని వారధి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.